# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను
http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...
సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 279 గురువారం 9 మే 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


# అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి



- కాంగ్రెస్ పాపాలను ప్రజలు మరిచిపోలేదు
- తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ ద్వారా ప్రజలను దోచుకుంటున్నారు
- కాంగ్రెస్ పార్టీ చేస్తున్న రాజకీయంతో.. ఓబీసీలకు తీవ్ర నష్టం జరుగుతుంది
- ఎస్టీ, ఎస్సీ, బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చేందుకు ముందు రాణి కాంగ్రెస్ ముస్లింలకు ఆ రిజర్వేషన్లు కట్టబెట్టేందుకు ముందుకు వస్తుంది
- ద్రౌపది ముర్మును రాష్ట్రపతి చేయాడానికి కాంగ్రెస్ పార్టీ ఎందుకు అడ్డు పడిందో చాలా కాలం తనకు అర్థం కాలేదు
- తెలంగాణ వీరులు, మహిళలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుందా?
- ప్రపంచంలో చాలా దేశాల్లో అశాంతి, అస్థిరత్వం ఉంది
- దేశం ఇతరుల చేతిలోకి వెళ్లకూడదంటే అబ్ కీ బార్ మోదీ సర్కార్
- జన గర్జనలో ప్రధాని మోదీ

వరంగల్, మే 8

ప్రపంచంలో చాలా దేశాల్లో అశాంతి, అస్థిరత్వం ఉందని మోదీ తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశం ఇతరుల చేతిలోకి వెళ్ల కూడదని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. అందుకే దేశం అబ్ కీ బార్ మోదీ సర్కార్ అంటుందన్నారు. గతంలో దేశంలో వరుస బాంబు పేలుళ్ల జరిగేవన్నారు. కానీ ఇప్పటి వరకు మూడు దశల్లో పోలింగ్ జరిగిందని.. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో వేల కోట్ల కుంభకోణాలు జరిగాయన్నారు. ఆ పార్టీ ఎక్కడ ఉంటుందో.. అక్కడ కుంభోకణం ఉంటుందన్నారు. ఆ పార్టీ పదేళ్ల క్రితం చేసిన పాపాలను ప్రజలు మరిచిపోలేదని చెప్పారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వకూడదని బీఆర్ అంబేద్కర్ స్పష్టం చేశారు. కానీ కర్ణాటకలో బీసీ రిజర్వేషన్లు కత్తిరించి.. వాటిని ముస్లింలకు ఇచ్చిందని ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు.బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్‌లో ఏర్పాటు చేసి భారీ బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. వరంగల్ నగరానికి బీజేపీతో మంచి అనుబంధం ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 40 ఏళ్ల క్రితం బీజేపీకి ఇద్దరు ఎంపీలు మాత్రమే ఉండేవారన్నారు. అందులో ఒక ఎంపీ జంగారెడ్డి.. -మిగతా3లో


# వచ్చే పదేళ్లు రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రి

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- తనకు పదవులపై ఆశ లేదన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జూన్ 5న కాంగ్రెస్‌లో చేరుతారని వ్యాఖ్య
- కవిత తెలంగాణ పరువు తీస్తున్నారని విమర్శలు
- కేసీఆర్‌ను ఫుట్‌బాల్ ఆడుకుంటానన్న తలసాని ఆ తర్వాత గొర్రెలు, బర్రెలు, చేపలు తిన్నాడని ఎద్దేవా
- ఏపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి లేదు
- ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలుపుపై కోమటిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- ఏపీలో పార్టీ నష్టపోతుందని తెలిసినప్పటికీ సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారన్న మంత్రి
- దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో ఎన్నికలు జరుగుతున్నాయి



హైదరాబాద్

రానున్న పదేళ్లు రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రిగా ఉంటారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. తనకు పదవులపై ఆశ లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జూన్ 5న కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారన్నారు. త్వరలో బీఆర్ఎస్ దుకాణం ఖాళీ అవుతుందని జోస్యం చెప్పారు. ఆరుగురు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు తనను సంప్రదించారని తెలిపారు. డీలిమిటేషన్ -మిగతా3లో



## కాంగ్రెస్ బీసీ ద్రోహి

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- తాము ఒక్క దెబ్బతో దేశంలో పేదరికాన్ని తొలగిస్తామని రాహుల్ గాంధీ చెబుతున్నారు
- మీ ట్రాక్ రికార్డు చూస్తే మీ నానమ్మ దేశంలో ఒక్క దెబ్బతో ఎమర్జెన్సీ విధించారు

# గులాబీ దళంలో అసంతృప్తులు

- అన్ని పార్టీలలో విజయ గర్వం తొణికిసలాడుతోంది
- ప్రతికూల పరిస్థితుల ప్రభావంతో బీఆర్ఎస్‌లో ఆ జోష్ తగ్గిందనే చెప్పాలి
- అసెంబ్లీ ఎన్నికలలో అక్కరకు వచ్చిన కుల సంఘాల లీడర్లు, బస్తీ లీడర్లు బీఆర్ఎస్‌ను పట్టించుకోవడం లేదు
- పతి పార్లమెంట్ పరిధిలో ముమ్మర ప్రచారం చేస్తున్నారు నేతలు
- అయినప్పటికీ క్యాడర్ నుంచి ఆశించిన మేరకు పోటీ చేసే అభ్యర్థికి సపోర్టు రావడం లేదని సమాచారం




హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికల ప్రచారం మరికొద్ది రోజులు మాత్రమే ఉంది. తెలంగాణలో అన్ని పార్టీలలో విజయ గర్వం తొణికిసలాడుతోంది. అయితే, ప్రతికూల పరిస్థితుల ప్రభావంతో బీఆర్ఎస్‌లో ఆ జోష్ తగ్గిందనే చెప్పాలి. గత అసెంబ్లీ ఎన్నికలలో అక్కరకు వచ్చిన కుల సంఘాల లీడర్లు, బస్తీ లీడర్లు బీఆర్ఎస్‌ను పట్టించుకోవడం లేదు. క్యాడర్ కూడా నిరుత్సాహంగా ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో తమ పార్టీకి 10 నుంచి 12 స్థానాలు వస్తాయని, కేంద్రంలో చక్రం తిప్పేది తామేనంటూ చెబుతున్నారు. పైకి మేకపోతు -మిగతా3లో

# కొత్త తిట్ల కోసం పరిశోధన బృందాలు

- సీఎం రేవంత్ రెడ్డిపై కిషన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం
- తెలంగాణలో బీజేపీకి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్న కిషన్ రెడ్డి
- బీజేపీకి ఆదరణ పెరుగుతుండటంతో రేవంత్ రెడ్డిలో అసహనం పెరుగుతోందన్న బీజేపీ నేత
- జర్నలిస్టులను జైల్లో వేస్తామనడం ఆయన గర్వానికి నిదర్శనమని మండిపాటు



హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో బీజేపీకి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. తమపై ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. బీజేపీకి ఆదరణ పెరుగుతుండటంతో సీఎం రేవంత్ రెడ్డిలో రోజురోజుకూ అసహనం పెరిగిపోతోందని విమర్శించారు. సీఎం హోదాలో ఉన్న విషయాన్ని కూడా ఆయన -మిగతా3లో

## నిరుద్యోగం, ధరల మంటపై స్పందించాలి

- మోదీకి ప్రియాంక గాంధీ సవాల్
- మోదీ ఇలాంటి పనికిమాలిన అంశాలపై విరుచుకుపడే బదులు నిరుద్యోగం, ధరల మంట, మహిళలపై వేధింపుల వంటి అంశాలను తలకెత్తుకోవాలి
- యావత్ దేశ ఆస్తులను ప్రధాని కొందరు బిలియనీర్లకు కట్టబెట్టడం దేశం యావత్తూ చూస్తున్న క్రమంలో ప్రధాని వివరణలు ఇవ్వాలి





## శరీర రంగును చూసి ప్రజలను అవమానిస్తారా?

- పిట్రోడా వ్యాఖ్యలపై ప్రధాని మోదీ ఫైర్
- దక్షిణాదివారు ఆఫ్రికన్లలా ఉంటారన్న శామ్ పిట్రోడా వ్యాఖ్యలపై ప్రధాని మోదీ ఆగ్రహం
- చాలామంది ప్రజల రంగు నలుపుగా ఉంటుందని వెల్లడి
- శ్రీకృష్ణుడి రంగు కూడా నల్లగానే ఉంటుందని వ్యాఖ్య
- శరీరం రంగు ఆధారంగా ప్రజలను అవమానిస్తే సహించేది లేదని హెచ్చరిక

# శరీర రంగును చూసి ప్రజలను అవమానిస్తారా?

దేశ ప్రజలపై ఇండియన్ ఓవర్‌సీస్ కాంగ్రెస్ చైర్మెన్ సామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. శరీర రంగును చూసి ప్రజలను అవమానిస్తారా? అంటూ విరుచుకుపడ్డారు. నల్లటి చర్మం కలిగిన శ్రీకృష్ణుడి భూమి ఇది అని, ఆయన్ను ఇక్కడ పూజిస్తున్నామని ప్రధాని మోదీ ధ్వజమెత్తారు. పిట్రోడా జాత్యహంకార వ్యాఖ్యలకు కాంగ్రెస్ యువరాజు (రాహుల్‌ను ఉద్దేశిస్తూ) సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చర్మం రంగు ఆధారంగా మన దేశ ప్రజలను అగౌరవపరచడాన్ని ఎన్నటికీ సహించేది లేదని ప్రధాని తేల్చి చెప్పారు. దక్షిణ భారతీయులు ఆఫ్రికన్లలా కనిపిస్తారన్న కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. పిట్రోడా చేసిన జాతి వివక్ష వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. శరీర రంగు చూసి ప్రజలను అవమానిస్తారా? అని నిలదీశారు. చాలామంది ప్రజల శరీరం రంగు నలుపుగా ఉంటుందన్నారు. దాని ఆధారంగా యోగ్యతను నిర్ణయిస్తారా? అన్నారు. శ్రీకృష్ణుడి రంగు కూడా నలుపేనని గుర్తుంచుకోవాలన్నారు. శరీరం రంగు ఆధారంగా ప్రజలను అవమానిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈశాన్య ప్రజలు చైనీయుల్లా, దక్షిణాదివారు ఆఫ్రికన్లలా కనిపిస్తారని శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి.

ప్రెసిడెన్షియల్ ఎన్నికల్లో ద్రౌపది ముర్మును కాంగ్రెస్ ఎందుకు వ్యతిరేకించిందో తనకు ఇప్పుడు అర్థమైందని ప్రధాని వ్యాఖ్యానించారు. 'ప్రెసిడెన్షియల్ ఎన్నికల్లో ద్రౌపది ముర్మును కాంగ్రెస్ ఎందుకు వ్యతిరేకించిందని నేను అప్పుడు ఆశ్చర్యపోయాను. అప్పుడు నాకు అర్థం కాలేదు. కానీ ఆదివాసి అయిన ముర్మును కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఓడించాలని ప్రయత్నించిందో ఇప్పుడు అర్థమైంది. ద్రౌపది ముర్ము గారి చర్మం రంగు నలుపు.. ఇక్కడ ఉన్న రాజకుమారిడికి (రాహుల్‌ను ఉద్దేశిస్తూ) అమెరికాలో ఓ ఫ్రెండ్, ఫిలాసఫర్, గైడ్ ఉన్నారు (పిట్రోడాను ఉద్దేశిస్తూ). ఆయన ఇటీవలే ఓ మాట చెప్పారు. చర్మం నల్లగా ఉన్నవారంతా ఆఫ్రికన్లు అని. అంటే చర్మం రంగును బట్టి ద్రౌపది ముర్ముగారిని ఆఫ్రికన్ అని కాంగ్రెస్ వాళ్లు భావించి ఉంటారు. అందుకే ప్రెసిడెంట్ ఎన్నికల్లో ఆమెను ఓడించాలని కాంగ్రెస్ పార్టీ భావించి ఉంటుంది. దేశంలో చాలా మందికి నలుపు చర్మం ఉంటుంది. ఈ నలుపు ఎక్కడి నుంచి వచ్చిందనేది అర్థం చేసుకోవాలి. భగవాన్ శ్రీకృష్ణుడు రంగు నీలం, నలుపు' అని మోదీ పేర్కొన్నారు.



**ఇంతకీ ఏం జరిగిందంటే..?**

ఇటీవలే వారసత్వ పన్ను గురించి కామెంట్ చేసి వివాదంలో ఇరుక్కున్న సామ్ పిట్రోడా తాజాగా భారత ప్రజలపై అనుచిత వ్యాఖ్యలు చేసి మరో వివాదానికి తెరలేపిన విషయం తెలిసిందే. దక్షిణ భారతంలో ఉన్న వాళ్లు ఆఫ్రికన్లుగా, తూర్పున ఉన్నవాళ్లు చైనీయులుగా, పశ్చిమంలో ఉన్నవాళ్లు అరబ్బులుగా కనిపిస్తున్నారని పిట్రోడా వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 75 ఏళ్లుగా ప్రజలు సంతోషకర వాతావరణంలో బ్రతికారని, అక్కడక్కడ చిన్నచిన్న స్పర్థలు తప్ప ఏమీలేవని ఆయన అన్నారు. భారత్‌లో ఉన్న ప్రజాస్వామ్యం గురించి ఆయన వ్యాఖ్యానిస్తూ.. భారత్ భిన్నత్వ దేశమని, కానీ అందరూ కలిసికట్టుగా ఉంటారని, తూర్పున ఉన్నవాళ్లు చైనీయులుగా, పశ్చిమంలో ఉన్నవాళ్లు అరబ్బులుగా, ఉత్తరంలో ఉన్నవాళ్లు శ్వేతజాతీయులుగా, దక్షిణంలో ఉన్న వాళ్లు బహుశా ఆఫ్రికన్లుగా కనిపిస్తారని పిట్రోడా పేర్కొన్నారు. భారత దేశ ప్రజలు భిన్న భాషలను, మతాలను, ఆహారాన్ని, ఆచారాలను గౌరవిస్తారన్నారు. భారత్‌లో ప్రతి ఒక్కరికీ స్థానం ఉందని, ప్రతి ఒక్కరూ ఏదో ఒక రీతిలో కాంప్రమైజ్ అవుతుంటారని ఆయన తెలిపారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర దుమారం రేపుతున్నాయి. దీనిపై బీజేపీ సహా కాంగ్రెస్‌లోని పలువురు నేతలు కూడా మండిపడుతున్నారు.

# నిరుద్యోగం, ధరల మంటపై స్పందించాలి

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ చౌకబారు ప్రకటనలపై కాకుండా ప్రజలను పట్టిపీడిస్తున్న సమ స్యలపై గొంతెత్తాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. దేశంలో తూర్పు ప్రాంత ప్రజలు చైనీయులుగా, దక్షిణాది వారు ఆఫ్రికన్లుగా కనిపిస్తారని ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చీఫ్ సామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలను మీడియా ప్రస్తావించగా ప్రియాంక గాంధీ స్పందిస్తూ మోదీ వ్యవహార శైలిని తప్పుపట్టారు. మోదీ ఇలాంటి పనికిమాలిన అంశాలపై విరుచుకుపడే బదులు నిరుద్యోగం, ధరల మంట, మహిళలపై వేధింపుల వంటి అంశాలను తలకెత్తుకోవాలని ప్రియాంక గాంధీ సవాల్ విసిరారు. ఇక అంబానీ-అదానీ విమర్శలను రాహుల్ గాంధీ నిలిపివేశారని ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై రాయ్‌బరేలిలో జరిగిన ర్యాలీలో ప్రియాంక గాంధీ స్పందించారు. గత కొద్ది రోజులుగా ప్రధాని మోదీ చాలా వివరణలు ఇస్తున్నారని అన్నారు. ప్రధాని మోదీ తన సోదరుడిని షెహజాద అని పిలుస్తున్నారని కానీ అతడు షెహన్‌షా అని ప్రియాంక పేర్కొన్నారు. యావత్ దేశ ఆస్తులను ప్రధాని కొందరు బిలియనీర్లకు కట్టబెట్టడం దేశం యావత్తూ చూస్తున్న క్రమంలో ప్రధాని వివరణలు ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొందని ప్రియాంక గాంధీ ఆరోపించారు.

**రాయ్‌బరేలీలో కొత్త శకం ఆరంభం: ప్రియాంక**

కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కోసం రాయ్‌బరేలీ మరోసారి సిద్ధమవుతుందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ స్పష్టం చేశారు. ఈ నియోజకవర్గంతో పార్టీకి శతాబ్దం అనుబంధం ఉందని తెలిపారు. కొత్త నాయకత్వంతో రాయబరేలీలోని ప్రజలు కొత్త శకంలోని ప్రవేశించ బోతున్నారని ఆమె పేర్కొన్నారు. రాయబరేలీ ప్రజలతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు.. ప్రతీ ఒక్కరు ఉత్సాహంతో అందుకోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు.

రాయ్‌బరేలీ, బచ్చర్వాన్‌లలో స్ట్రీట్ మీటింగ్స్ నిర్వహిస్తామని ప్రియాంక గాంధీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. అలాగే తుల్వాసా, మహరాజ్‌గంజ్, హాలోర్, భవానీగఢ్, గూడ, తిలిందా, ఇన్‌చౌలీ, సుడాలి ప్రాంతాల్లో సైతం ఆమె ఎన్నికల ప్రచారం చేపట్టనున్నారు. ఈ ఎన్నికల్లో రాయ్‌బరేలీ నుంచి రాహుల్ గాంధీ ఎన్నికల బరిలో నిలిచారు. ఆయన ప్రత్యర్థిగా యూపీ మంత్రి దినేష్ ప్రతాప్ సింగ్‌ను బీజేపీ బరిలో నిలిపింది. గత ఎన్నికల్లో అంటే.. 2019లో రాయ్‌బరేలీ నుంచి సోనియాగాంధీ విజయం సాధించారు. కానీ ప్రస్తుతం ఆమె రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. దీంతో రాహుల్ ఈ నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో దిగారు. మరోవైపు రాహుల్ గాంధీ అమేఠీ నుంచి బరిలో దిగుతారనే ఓ ప్రచారం అయితే గతంలో వైరల్ అయింది. కానీ అనూహ్యంగా రాహుల్ గాంధీని రాయ్‌బరేలీ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించింది. అలాగే అమేఠీ అభ్యర్థిగా కేఎల్ శర్మను ఎంపిక చేసింది. కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ నిర్ణయంపై బీజేపీ అగ్రనేతలు.. ఆ పార్టీపై తమదైన శైలిలో విమర్శలు గుప్పించారు. రాయ్‌బరేలీ నుంచి రాహుల్ గాంధీని బరిలో దింపడంతో.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందే ఓటమిని అంగీకరించిందని ఆరోపించారు. అందుకే రాహుల్‌గాంధీని అమేఠీ నుంచి కాకుండా.. రాయ్‌బరేలీ నుంచి పోటీకి దింపారని విమర్శలు గుప్పించింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో అమేఠీ నుంచి బరిలో దిగిన రాహుల్ గాంధీ.. బీజేపీ అభ్యర్థి స్మృతీ ఇరానీ చేతిలో ఓడిపోయిన సంగతి తెలిసిందే. ఇక అవే ఎన్నికల్లో కేరళలోని వయనాడ్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆయన గెలుపొందారు. మరో వైపు ఈ ఎన్నికల వేళ.. ఆయన వయనాడ్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఆ నియోజకవర్గంలో పోలింగ్ పూర్తి అయిన అనంతరం.. రాహుల్ గాంధీ రాయ్‌బరేలీ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీకి దిగారు. దీనిపైన సైతం బీజేపీ విమర్శల వర్షం కురిపిస్తుంది.



# ఆసుపత్రిలో అవినీతి.. 9 మంది అరెస్ట్

**న్యూడిల్లీ :** ఢిల్లీలోని రామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రిలో చోటు చేసుకున్న అవినీతి రాకెట్‌ను సీబీఐ ఛేదించింది. ఆసుపత్రిలో అవినీతికి పాల్పడుతున్న 9 మంది సిబ్బందిని సీబీఐ బుధవారం అరెస్ట్ చేసింది. వారిలో ఇద్దరు వైద్యులతోపాటు సీనియర్ ల్యాబ్ ఇన్‌చార్జ్ ఉన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల నుంచే కాకుండా.. మెడికల్ రిప్రజెంటేటివ్స్ వద్ద నుంచి వీరు భారీగా లంచాలు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై విచారణ జరిపిన సీబీఐ వారిని అరెస్ట్ చేసింది. వారిలో.. కార్డియాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పర్వత గౌడతోపాటు కార్డియాలజీ విభాగంలోని ప్రొఫెసర్ డాక్టర్ అజయ్ రాజ్‌లను సీబీఐ అరెస్ట్ చేసింది. అలాగే సీనియర్ ల్యాబ్ ఇన్‌చార్జీ రజనీష్ కుమార్ సైతం అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు. రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రిలో సిబ్బంది లంచాలను డిమాండ్ చేస్తున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ క్రమంలో సీబీఐ దర్యాప్తు చేపట్టింది. అందులోభాగంగా.. గుండెకు వేసే స్టంట్స్‌తోపాటు వైద్యానికి అవసరమైన పరికరాలు, గుండెకు వేసే స్టంట్స్‌లో నిర్దిష్ట బ్రాండులే కావాలని డిమాండ్ చేయడం.. ల్యాబ్స్‌లో వైద్య పరికరాలు, ఇక ఆసుపత్రిలో చేరిన రోగుల నుంచి లంచాల రూపంలో నగదు వసుల్ చేయడం.. అలాగే నకిలీ వైద్య ధృవపత్రాలను జారీ చేస్తున్నట్లు సీబీఐ గుర్తించింది. అందులో ప్రమేయమున్న 9 మంది సిబ్బందిని సీబీఐ అరెస్ట్ చేసింది.



## కాంగ్రెస్ బీసీ ద్రోహి

కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు బీసీ ద్రోహులని, వెనుకబడిన వర్గాలకు ఆ పార్టీలు వ్యతిరేకమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా యూపీలోని లఖింపూర్ ఖేరిలో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తాము ఒక్క దెబ్బతో దేశంలో పేదరికాన్ని తొలగిస్తామని రాహుల్ గాంధీ చెబుతున్నారని ఎద్దేవా చేశారు. మీ ట్రాక్ రికార్డు చూస్తే మీ నానమ్మ దేశంలో ఒక్క దెబ్బతో ఎమర్జెన్సీ విధించారని, మీ తండ్రి ట్రిపుల్ తలాక్‌ను పునరుద్ధరించారని గుర్తు చేశారు. యూపీలో కాంగ్రెస్ పార్టీ ఆ పార్టీ మిత్రపక్షం ఎస్పీ బీసీల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా వ్యహరిస్తున్నాయని మండిపడ్డారు.

## జేపీ నడ్డా, అమిత్ మాలవీయకు సమన్లు



**బెంగళూరు:** కర్ణాటక బీజేపీ విభాగం సోషల్‌మీడియోలో 'అభ్యంతకర పోస్ట్' పెట్టడంపై ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పార్టీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయకు బెంగళూరు పోలీసులు బుధవారంనాడు సమన్లు పంపారు. వారం రోజుల్లోగా తమ ముందు హాజరుకావాలని అందులో కోరారు. హైంగ్రౌడ్స్ పోలీస్ ఇన్వెస్టిగేటింగ్ అధికారి ఈ సమన్లు పంపారు. ముస్లింల రిజర్వేషనకు కాంగ్రెస్ సానుకూలంగా ఉందంటూ బీజేపీ కర్ణాటక చీఫ్ బీవై విజయేంద్ర ఒక వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఎస్‌సీలు, ఎస్టీలు, ఓబీసీలతో పోలిస్తే ముస్లింలకు పెద్దమొత్తంలో నిధులను రాహుల్ గాంధీ, సీఎం సిద్ధరామ్యయ్య కేటాయిస్తున్నారని ఆ వీడియోలో బీజేపీ ఆరోపించింది. దీనిపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎఫ్ఐఆర్ నమోదైంది.

## 'ఎయిర్ ఇండియా'ను మూసివేయాలి..

## ఫ్లైట్స్ రద్దుపై గులాం నబీ ఆజాద్ ఆగ్రహం

**న్యూఢిల్లీ:** 'ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్'కు చెందిన పైలట్లు, సిబ్బంది సామూహికంగా సిక్ లీవ్ తీసుకున్నారు. ఈ నేపథ్యంలో సుమారు 80కుపైగా విమాన సర్వీసులు రద్దయ్యాయి. దీంతో ఇబ్బందిపడిన జమ్ముకశ్మీర్ మాజీ సీఎం, డీపీఏపీ అధ్యక్షుడు గులాం నబీ ఆజాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



'ఎయిర్ ఇండియా'ను మూసివేయాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానాల ఆకస్మిక రద్దుతో వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గులాం నబీ ఆజాద్, ఢిల్లీ నుంచి శ్రీనగర్ వెళ్లాల్సి ఉండగా, ఆ విమానం కూడా రద్దు అయ్యింది. దీంతో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో సుమారు నాలుగు గంటలు వేచి ఉన్న ఆయన తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. విమానాలు రద్దైన విషయాన్ని ప్రయాణికులకు ముందుగా సమాచారం ఎందుకు ఇవ్వలేదు అని ప్రశ్నించారు. కాగా, ఎయిర్ ఇండియా సంస్కృతి చెడ్డదన్న గులాం నబీ ఆజాద్, ఆ సంస్థను మూసి వేయాలని అన్నారు. 'నేను పౌర విమానయాన మంత్రిగా ఉన్నప్పుడు, ఎయిర్ ఇండియా పైలట్లు 40 రోజుల సమ్మెకు పిలుపునిచ్చారు. అప్పుడు మేం ప్రైవేట్ విమానయాన సంస్థలను తీసుకువచ్చాం. కానీ వారు (ఎయిర్ ఇండియా) గుణపాఠం నేర్చుకోలేదు' అని వ్యాఖ్యానించారు. చివరకు తాను ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానంలో ప్రయాణిస్తున్నట్లు మీడియాతో ఆయన అన్నారు.

## పెన్ డ్రైవ్‌ల వెనుక ఉన్నది కుమారస్వామే

## డీకే సంచలన ఆరోపణ

**బెంగళూరు:** లోక్‌సభ ఎన్నికల వేళ వెలుగుచూసిన ప్రజ్వల్ రేవణ్ణ అభ్యంతకర వీడియోల వ్యవహారం ఇప్పట్లో సద్దుమణిగేలా లేదు. పెన్‌డ్రైవ్‌లో వందలాది వీడియోలు బయటపడటం, వీడియోల లీక్ వెనుక భారీ కుట్ర జరిగిందంటూ మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి ఆరోపణలు చేయడంపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఘాటుగా స్పందించారు.



పెన్ డ్రైవ్‌ల వెనుక ఉన్నది కుమారస్వామేనని, వ్యక్తుల రాజకీయ జీవితాన్ని అంతం చేయడం, బ్లాక్‌మెయిలింగ్ చేయడంలో ఆయన కింగ్ అని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు అభ్యంతరకర వీడియోలున్న 25 వేల పెన్‌డ్రైవ్‌లు విడుదల చేయడం వెనుక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఉన్నారని కుమారస్వామి మంగళవారంనాడు ఆరోపించారు. దీనిపై డీకే తాజాగా స్పందిస్తూ, కుమారస్వామి 'బ్లాక్‌మెయిలింగ్ కింగ్' అని ఎద్దేవా చేశారు.


**లీడ్, డైరెక్టర్, ప్రొడ్యూసర్ ఆయనే...**

ఈ కథకు లీడ్, దర్శకుడు, నిర్మాత కుమారస్వామేనని, పెన్ డ్రైవ్‌ల వ్యవహారం ఆయనకు బాగా తెలుసునని డీకే చెప్పారు. ఒకరి వెంట మరొకరి రాజకీయ జీవితానికి పాడె కట్టడం ఆయన పని అని ఆరోపించారు. అధికారులు, రాజకీయనాయకులతో సహా ప్రతి ఒక్కరిని ఆయన బెదిరిస్తుంటారని, బ్లాక్‌మెయిలింగ్ కింగ్ అని చెప్పారు. సమయం వచ్చినప్పుడు ఇవన్నీ చర్చకు వస్తాయని, అసెంబ్లీలో కూడా దీనిపై చర్చించేందుకు తాము సిద్ధమని డీకే తెలిపారు. 'సిట్' అంటే శివకుమార్ ఇన్వెస్టిగేషన్ టీమ్, సిద్ధరామయ్య ఇన్వెస్టిగేషన్ టీమ్ అంటూ కుమారస్వామి చేసిన వ్యాఖ్యలపై డీకే కొట్టివేశారు. పెన్ డ్రైవ్‌ల వ్యవహారం వెనుక కర్త, కర్మ, క్రియ ఆయనేనని, ఆయన ఏమిటనేది తమకు బాగా తెలుసునని చెప్పారు.

## సౌరాష్ట్రను వణికించిన స్వల్ప భూకంపం..

## భయాందోళనకు గురైన ప్రజలు

గుజరాత్ రాష్ట్రంలో భూకంపం సంభవించింది. మధ్యాహ్నం 3:18 గంటల సమయంలో భూమి స్వల్పంగా కంపించింది. భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 3.4గా నమోదైనట్లు గుజరాత్ స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ తెలిపింది.



సౌరాష్ట్ర లోని తలాలాకు ఉత్తర-ఈశాన్యంగా 12 కిలోమీటర్ల దూరంలో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు వెల్లడించింది. భూమి స్వల్ప వ్యవధిలోనే కంపించడంతో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. భూమి ఒక్కసారిగా కంపించడంతో ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు.

# అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి

-మొదటి పేజి తరువాయి

హన్మకొండ నుంచి గెలుపొందారని మోదీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అహ్మదాబాద్ తన కర్మభూమి అని.. ఆ నగర దేవత భద్రకాళి అని చెప్పారు. అలాగే వరంగల్‌లో కూడా నగర దేవత భద్రకాళి అని మోదీ గుర్తు చేశారు. ఈ క్షేత్రం కాకతీయ సామ్రాజ్య వైభవానికి ప్రతీక అని ఆయన అభివర్ణించారు. భద్రకాళి చరణాలకు ఈ సందర్భంగా మోదీ నమస్కారాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఏ రాష్ట్రంలో అదికారంలోకి వస్తే.. ఆ రాష్ట్రం.. ఆ పార్టీకి ఏటీఎంగా మారుతుందని పేర్కొన్నారు. అందుకు జార్ఖండ్‌లో దొరికిన నగదే అందుకు ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోయిందని విమర్శించారు. ఆ నగదు ఎక్కడకు వెళ్తుందని ఆయన ప్రశ్నించారు. ఇక తెలంగాణలో ఆర్ ఆర్ ట్యాక్స్ ద్వారా ప్రజలను దోచుకుంటున్నారన్నారు. ఆ డబుల్ ఆర్ ట్యాక్స్‌లో ఒక ఆర్ హైదరాబాద్‌కు వెళ్లితే.. మరో ఆర్ ట్యాక్స్ ఢిల్లీకి వెళ్తుందని ఆరోపించారు. ఇదే తరహా రిజర్వేషన్లు ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేయాలని ఆ పార్టీ భావిస్తుందన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీని గమనిస్తే.. ఎస్టీ, ఎస్సీ, బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చేందుకు ముందు రాదు కానీ.. ముస్లింలకు ఆ రిజర్వేషన్లు కట్టబెట్టేందుకు ముందుకు వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న రాజకీయంతో.. ఓబీసీలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగలకు రిజర్వేషన్ ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ అడ్డు పడుతుందన్నారు. అయితే మాదిగలకు తాను ఇచ్చిన హామీ మరిచిపోలేదన్నారు. ఇక బీఆర్ఎస్ సైతం బుజ్జగింపు రాజకీయాలే చేస్తుందన్నారు. 2014లో దళిత వ్యక్తి సీఎంగా చెస్తానని ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారని చెప్పారు. కానీ ఆయన ఆ పని చేయలేదన్నారు. నాలుగో దశ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమ సీట్ల కోసం.. భూతద్దంలో కాదు.. మైక్రోస్కోప్‌లో వెతుకోవాల్సి ఉంటుందన్నారు. సమ్మక, సారక్క గిరిజన యూనివర్సిటీకి కేంద్రం ఆమోదిస్తే.. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అటంకాలు పెడుతుందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ భయపడుతుందన్నారు. 2014లో తాము అధికారంలోకి రాగానే దళిత వ్యక్తి రామనాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా చేశామని.. అలాగే 2019లో అదివాసీలకు చెందిన ద్రౌపది ముర్మును రాష్ట్రపతిని చేశామని తెలిపారు. కానీ ఈ రెండు నియామకాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకించిందని మోదీ గుర్తు చేశారు. ద్రౌపది ముర్మని రాష్ట్రపతి చేయాడానికి కాంగ్రెస్ పార్టీ ఎందుకు అడ్డు పడిందో చాలా కాలం తనకు అర్థం కాలేదన్నారు. కానీ ఆ తర్వాత అసలు విషయం అర్తమైందని చెప్పారు. ద్రౌపది ముర్మ గారి చర్మం రంగు నలుపు.. ఇక్కడ ఉన్న రాజకుమారిడికి అమెరికాలో ఓ ఫ్రెండ్, ఫిలాసఫర్, గైడ్ ఉన్నారని వివరించారు. ఆయన ఇటీవల ఓ మాట చెప్పారు.. చర్మం నల్లగా ఉన్నవారంతా ఆఫ్రికన్లు అని చెప్పారన్నారు. అంటే చర్మం రంగును బట్టి ద్రౌపది ముర్మగారిని ఆఫ్రికన్ అని కాంగ్రెస్ వాళ్లు భావించి ఉంటారన్నారు. అందుకే ఆమెను ఓడించాలని కాంగ్రెస్ పార్టీ భావించి ఉంటుందని విపులీకరించారు. దేశంలో చాలా మందికి నలుపు చర్మం ఉంటుదన్నారు. ఈ నలుపు ఎక్కడి నుంచి వచ్చిందనేది అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. భగవాన్ శ్రీకృష్ణుడు రంగు నీలం, నలుపు అని మోదీ గుర్తు చేశారు. సోనియా జన్మదినం రోజు.. రుణ మాఫీ చేస్తానని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందన్నారు. చివరకు ఆగస్ట్ 15వ తేదీకి రుణమాఫీని మార్చరన్నారు. సనాతన



ధర్మాన్ని తిట్టే వారిని నమ్మగలమా అని మోదీ ఈ సందర్భంగా ప్రశ్నించారు. గతంలో పలు నగరాల్లో వరుస బాంబు పేలుళు జరిగేవన్నారు. తెలంగాణ వీరులు, మహిళలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుందా? అని ప్రశ్నించారు. హామీలు ఇచ్చి.. మరిచిన కాంగ్రెస్.. తెలంగాణకు మేలు చేస్తుందా అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. మహిళలకు 2,500 ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ హామీ ఏమైందని ఈ సందర్భంగా మోదీ ప్రశ్నించారు.

### వరంగల్‌ను బీఆర్ఎస్, కాంగ్రెస్ బారి నుంచి కాపాడాలి

మూడో విడత పోలింగ్‌లో రెండు విషయాలు స్పష్టం అయ్యాయి. బీజేపీ విజయం వైపు దూసుకెళ్తోంది. కాంగ్రెస్ తాము ఎక్కడ గెలుస్తామా? అని భూతద్దంతో చూస్తోంది. కానీ, నాలుగో విడతలో కాంగ్రెస్ గెలిచే సీట్లను చూడాలంటే భూతద్దం సరిపోదు.. మైక్రోస్కోప్ కావాల్సిందే అని దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. బుధవారం మధ్యాహ్నం బీజేపీ నిర్వహించిన ఓరుగల్లు జన గర్జన సభలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. ప్రపంచమంతా అస్థిరత, సంక్షోభ పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇలాంటి సమయంలో అబ్‌కీ బార్ మోదీ సర్కార్ అంటోంది. గతంలో కాంగ్రెస్ వచ్చిందంటే సమస్యలు వచ్చేవి. ఇండియా కూటమిలో ఒక్కో ఏడాది ఒక్కో ప్రధాని అనే ప్రచారం జరుగుతోంది. ఒక్కో ఏడాది ఒక్కో ప్రధాని ఉంటే దేశం బాగుపడుతుందా?.

ఇండియా కూటమి ఎక్కడ అధికారంలో ఉంటే.. ఆ రాష్ట్రంలో సంపదను ఏటీఎంలాగా దోచుకుంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను తొలగించి ముస్లింలకు ఇవ్వాలని ఇండియా కూటమి చూస్తోంది. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వొద్దన్న రాజ్యాంగ సూత్రాన్ని కాంగ్రెస్ పట్టించుకోవడం లేదు. ద్రౌపది ముర్మును కాంగ్రెస్ ఎందుకు ఓడించాలనుకుందో అర్థం కావడం లేదు. బహుశా రంగుచూసి ఓడించాలని నిర్ణయించినట్లు ఉంది. యువరాజుకు అమెరికాలో ఒక ఫ్రెండ్, గైడ్ (శ్యామ్ పిట్రోడాను ఉద్దేశిస్తూ..) ఉన్నారు. నల్లగా ఉన్నవారంతా ఆఫ్రికన్లే అని ఆ యువరాజుకి ఆ అంకుల్ చెప్పారు. అయినా చర్మం రంగు ఆధారంగా మన దేశంలో యోగ్యత నిర్ణయిస్తారా?" అని ప్రధాని మోదీ కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. .. కాంగ్రెస్ అబద్ధాలు ఎలా ఉంటాయో.. ప్రజలకు బాగా తెలుసు. తెలంగాణ కోసం బలిదానాలు చేసుకున్నవాళ్లకు పెన్షన్ ఇచ్చిందా?. మహిళలకు రూ.2,500 ఇస్తామన్న కాంగ్రెస్ హామీ నెరవేరిందా?. రుణ మాఫీ ఆగష్టు 15వ తేదీకి మార్చారు. అది మోసం చేయడం కాదా?. తెలంగాణలో పవర్‌కట్స్ పెరిగిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తెలంగాణలో ఆర్‌ఆర్ ట్యాక్స్ వసూలు అవుతోంది. ఆ ఆర్‌ఆర్ ట్యాక్స్‌లో ఒక వాటా ఇక్కడి హైదరాబాద్ ఆర్‌కు, మరో వాటా ఢిల్లీలోని ఆర్‌కు వెళ్తోంది

.. కాంగ్రెస్‌తో పాటు బీఆర్ఎస్ కూడా తెలంగాణ ప్రజల్ని మోసం చేసింది. 2014లో దళితులను సీఎం చేస్తానని బీఆర్ఎస్ మాట తప్పింది. ఎస్సీ, ఎస్టీ, బీసీలను బీఆర్ఎస్ కూడా మోసం చేసింది. దళిత బంధు పేరుతోనూ బీఆర్ఎస్ మోసం చేసింది. తమ హక్కుల కోసం పోరాడుతున్న మాదిగలకు రిజర్వేషన్లు నేను ఇప్పిస్తాను.

తెలంగాణలో కొందరు వేములవాడ రాజన్నపై ఒట్టు పెడుతున్నారు.. మరోవైపు సనాతన ధర్మాన్ని తిడుతున్నారు. సనాతన ధర్మాన్ని తిడుతున్న వాళ్ల మాటలు ఎవరైనా నమ్ముతారా?. కాకతీయ సామ్రాజ్యపు ప్రతీక వరంగల్. అహ్మదాబాద్ నా కర్మభూమి.. ఆ నగర దేవత కూడా భద్రకాళినే. గతంలో బీజేపీకి రెండు సీట్లు ఉన్నప్పుడు అందులో ఒకరు వరంగల్ నుంచే ఉన్నారు. వరంగల్‌ను కాంగ్రెస్, బీఆర్ఎస్ బారి నుంచి కాపాడాలి. అందుకోసం వరంగల్, మహబూబాబాద్ బీజేపీ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలి అని ప్రధాని మోదీ ఉమ్మడి వరంగల్ ఓటర్లను కోరారు.

### రాష్ట్రపతిగా ముర్మును ఎందుకు వ్యతిరేకించారో తర్వాత అర్థమైంది

నాలుగో దశ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమ సీట్ల కోసం.. భూతద్దంలో కాదు.. మైక్రోస్కోప్‌లో వెతుకోవాల్సి ఉంటుందన్నారు. సమ్మక, సారక్క గిరిజన యూనివర్సిటీకి కేంద్రం ఆమోదిస్తే.. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అటంకాలు పెడుతుందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ భయపడుతుందన్నారు. 2014లో తాము అధికారంలోకి రాగానే దళిత వ్యక్తి రామనాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా చేశామని.. అలాగే 2019లో అదివాసీలకు చెందిన ద్రౌపది ముర్మును రాష్ట్రపతిని చేశామని తెలిపారు.

కానీ ఈ రెండు నియామకాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకించిందని మోదీ గుర్తు చేశారు. ద్రౌపది ముర్మని రాష్ట్రపతి చేయాడానికి కాంగ్రెస్ పార్టీ ఎందుకు అడ్డు పడిందో చాలా కాలం తనకు అర్థం కాలేదన్నారు. కానీ ఆ తర్వాత అసలు విషయం అర్తమైందని చెప్పారు. ద్రౌపది ముర్మ గారి చర్మం రంగు నలుపు.. ఇక్కడ ఉన్న రాజకుమారిడికి అమెరికాలో ఓ ఫ్రెండ్, ఫిలాసఫర్, గైడ్ ఉన్నారని వివరించారు. ఆయన ఇటీవల ఓ మాట చెప్పారు.. చర్మం నల్లగా ఉన్నవారంతా ఆఫ్రికన్లు అని చెప్పారన్నారు.

అంటే చర్మం రంగును బట్టి ద్రౌపది ముర్మగారిని ఆఫ్రికన్ అని కాంగ్రెస్ వాళ్లు భావించి ఉంటారన్నారు. అందుకే ఆమెను ఓడించాలని కాంగ్రెస్ పార్టీ భావించి ఉంటుందని విపులీకరించారు. దేశంలో చాలా మందికి నలుపు చర్మం ఉంటుదన్నారు. ఈ నలుపు ఎక్కడి నుంచి వచ్చిందనేది అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. భగవాన్ శ్రీకృష్ణుడు రంగు నీలం, నలుపు అని మోదీ గుర్తు చేశారు.

సోనియా జన్మదినం రోజు.. రుణ మాఫీ చేస్తానని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందన్నారు. చివరకు ఆగస్ట్ 15వ తేదీకి రుణమాఫీని మార్చరన్నారు. సనాతన ధర్మాన్ని తిట్టే వారిని నమ్మగలమా అని మోదీ ఈ సందర్భంగా ప్రశ్నించారు. గతంలో పలు నగరాల్లో వరుస బాంబు పేలుళ్లు జరిగేవన్నారు. తెలంగాణ వీరులు, మహిళలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుందా? అని ప్రశ్నించారు. హామీలు ఇచ్చి.. మరిచిన కాంగ్రెస్.. తెలంగాణకు మేలు చేస్తుందా అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. మహిళలకు 2,500 ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ హామీ ఏమైందని ఈ సందర్భంగా మోదీ ప్రశ్నించారు.

# వచ్చే పదేళ్లు రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రి

-మొదటి పేజి తరువాయి

తర్వాత తెలంగాణలో 154 అసెంబ్లీ సీట్లు అవుతాయని... ఇందులో 125 కాంగ్రెస్ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మద్యం కేసులో ఇరుక్కొని తెలంగాణ పరువు తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కవితను చూస్తే నవ్వు వస్తోందన్నారు. కవిత బతుకమ్మ చుట్టూ తిరుగుతుందనుకున్నామని... కానీ బతుకమ్మలో బ్రాందీ బాటిల్ పెట్టుకొని తిరుగుతుందని గుర్తించలేకపోయామని ఎద్దేవా చేశారు.

తలసాని శ్రీనివాస్ యాదవ్ కంటే శంకరమ్మకి తెలివి ఎక్కువ ఉందని, అయినప్పటికీ తలసాని మంత్రి ఎలా అవుతాడని ప్రశ్నించారు. కేసీఆర్‌ని ఫుట్‌బాల్ ఆడుకుంటానన్న తలసాని... తర్వాత మంత్రి అయ్యి గొర్రెలు, బర్రెలు, చేపలు తిన్నాడని వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో క్యాంప్ పెట్టినప్పుడు మూడు రాత్రులు తాను కనీసం గది నుంచి కాలు బయట పెట్టలేదన్నారు. కొందరు డిల్లీ వెళ్లి పైరవీలు చేసుకున్నారన్నారు. కానీ తాను మాత్రం ఎక్కడికీ వెళ్ళలేదన్నారు.

### ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలుపుపై కోమటిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలపై తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీ ఎన్నికల్లో తమ పార్టీకి ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి లేదని వ్యాఖ్యానించారు. ఏపీలో పార్టీ నష్టపోతుందని తెలిసినప్పటికీ సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా షర్మిల బాధ్యతలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్ కాస్త మెరుగుపడిందనే అభిప్రాయం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో కోమటిరెడ్డి వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఆయన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో మాట్లాడారు.

### క్లిష్ట పరిస్థితుల్లో ఎన్నికలు

దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో ఎన్నికలు



జరుగుతున్నాయని... ఇలాంటి సమయంలో ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని కోమటిరెడ్డి అన్నారు. రెండుసార్లు బ్లాక్ మనీని వెనక్కి తెస్తామని చెప్పిన మోదీ ఇప్పుడు రాముడి జపం చేస్తున్నారన్నారు. మోదీ పదేళ్ల పాలనలో దేశ సంపద అంబానీ, అదానీ చేతుల్లోకి వెళ్లిందని విమర్శించారు. ఓట్ల కోసమే బీజేపీ రిజర్వేషన్లు ఎత్తివేయాలని చూస్తోందన్నారు. మరోసారి మోదీ ప్రధాని అయితే ఎన్నికలు జరగకుండా శాశ్వత ప్రధానిగా ప్రకటించుకుంటారన్నారు.

మోదీ సహా బీజేపీ నేతలు చేస్తున్న ఆర్‌ఆర్ ట్యాక్స్ ఆరోపణలను ఖండించారు. తాము అధికారంలోకి వచ్చాక ఒక్క టెండర్ కూడా పిలవలేదని, జీతాలు ఇవ్వలేనిస్థితి నుంచి ఒకటో తేదీనే వేతనాలు ఇస్తున్నామని వెల్లడించారు. ఇవి మోదీకి కనిపించడం లేదా? అని నిలదీశారు. ఉత్తరాదిన బీజేపీపై వ్యతిరేకత వచ్చిందని, అందుకే దక్షిణాదిన సీట్ల కోసం మోదీ రాజకీయ విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

### కేసీఆర్‌పై ఆగ్రహం

కేసీఆర్ అబద్ధాలు రామాయణం కంటే పెద్దదన్నారు. డిపాజిట్ల కోసమే కేసీఆర్ బస్సు యాత్ర చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ మాట్లాడే భాషకు ఎన్నికల కమిషన్ రెండు రోజులు మాత్రమే కాదని... శాశ్వతంగా ఆంక్షలు విధించాలని వ్యాఖ్యానించారు.

## కొత్త తిట్ల కోసం పరిశోధన బృందాలు



-మొదటి పేజి తరువాయి

మరిచిపోయారన్నారు.

జర్నలిస్టులను జైల్లో వేస్తామనడం ఆయన గర్వానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిట్లు, కొత్త కొత్త అబద్దాల కోసం ఆయన పరిశోధన బృందాలను నియమించుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో బీజేపీ మెజార్టీ సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి బూతులు మాట్లాడటం, కోతలు కోయడం తప్ప చేతలు ఏమీ లేవన్నారు. ట్యాక్స్ వసూలు చేసే చేతలు మాత్రమే ఉన్నాయని విమర్శించారు.

### రేవంత్ రెడ్డి ప్రమాదవశాత్తు ముఖ్యమంత్రి అయ్యాడు.. కిషన్ రెడ్డి సెటైర్లు

సీఎం రేవంత్ రెడ్డి అబద్ధపు ప్రచారాలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రమాదవశాత్తూ రేవంత్ రెడ్డి సీఎం అయ్యారని సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే బీజేపీపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అబద్ధాలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గాడిద గుడ్డు పెట్టదు కానీ రేవంత్ రెడ్డి పెట్టించారని విమర్శించారు. ప్రతి పబ్లిక్ మీటింగ్‌లో గాడిద గుడ్డుతో వస్తుంటే.. రేవంత్ రెడ్డి పార్టీ గాడిద గుడ్డు పార్టీయా? ఆయన గుర్తు గాడిద గుడ్డా? అని తెలంగాణ ప్రజలు అనుకుంటున్నారని సెటైర్ వేశారు. బీజేపీ రిజర్వేషన్లను తీసేస్తుందని జరుగుతున్న ప్రచారంపై కూడా కిషన్‌రెడ్డి స్పందించారు. రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్లను ఎవరూ తొలగించలేరని స్పష్టం చేశారు. రిజర్వేషన్లను తొలగించబోమని ప్రధాని మోదీ కూడా చెప్పారని గుర్తు చేశారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ తప్పుడు ఆరోపణలు చేస్తుందని ధ్వజమెత్తారు.

## గులాబీ దళంలో అసంతృప్తులు

-మొదటి పేజి తరువాయి




గాంభీర్యంగా ఉన్నా లోలోపల ఆ పార్టీ నేతలకు భయం పట్టుకుందని, జనాన్ని సమీకరించడం తలకు మించిన భారంగా మారిందనే టాక్ వినిపిస్తోంది. లోక్ సభ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు సాధించాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతోంది. ప్రతి పార్లమెంట్ పరిధిలో ముమ్మర ప్రచారం చేస్తున్నారు నేతలు. అయినప్పటికీ క్యాడర్ నుంచి ఆశించిన మేరకు పోటీ చేసే అభ్యర్థికి సపోర్టు రావడం లేదని సమాచారం. భువనగిరి, నాగర్ కర్నూల్, జహీరాబాద్ ఇలా మరికొన్ని పార్లమెంట్ సెగ్మెంట్లలో క్యాడర్ కలిసి రావడం లేదని తెలుస్తోంది. అసెంబ్లీ సెగ్మెంట్లలో ఓడిన అభ్యర్థులకే ఆయా నియోజకవర్గాల్లో బాధ్యతలు అప్పగించడంతో క్యాడర్‌తో పాటు జనం నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నాగర్ కర్నూల్ ఎంపీ సెగ్మెంట్ ప్రచారంలో భాగంగా మన్నెవారిపల్లె వెళ్లగా గ్రామస్తులు అడ్డుకున్నారు. ఎన్నికలకు ముందు ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులో భాగంగా భూములు కోల్పోయిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందజేస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పలు నియోజకవర్గాల్లో కొనసాగుతున్నట్టు సమాచారం. పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసి బీఆర్ఎస్ దాదాపుగా 40 రోజులు దాటింది. అన్ని వర్గాలతోనూ భేటీ అవుతున్నారు. సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ గెలుపుపై అభ్యర్థులు కొంత అనుమానమే వ్యక్తం చేస్తున్నారు. క్యాడర్ పూర్తిస్థాయిలో కలిసి రావడం లేదని పార్టీ అభ్యర్థులే అభిప్రాయపడుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు అధిష్టానం కిందిస్థాయి నేతలను గుర్తించకపోవడం, పార్టీలో సముచిత స్థానం కల్పించకపోవడం, కమిటీలు సైతం ఏర్పాటు చేయకపోవడం, గ్రూపులపై ఫోకస్ పెట్టలేదన్న విమర్శలున్నాయి. దాని వల్ల క్యాడర్, సెకండ్ స్థాయి నేతలూ అసంతృప్తితో ఉన్నారు. అయినప్పటికీ ఎంపీ అభ్యర్థులు మాజీ ప్రజాప్రతినిధులపై ఆధారపడ్డారు. వారిపై ఇప్పటికే వ్యతిరేకత ఉండటంతో క్యాడర్ పూర్తిస్థాయిలో పనిచేయడం లేదని సమాచారం. దీంతో ఎంపీ అభ్యర్థుల గెలుపుపై వారి ప్రభావం తీవ్రంగా చూపే అవకాశం ఉందని రాజకీయ విమర్శకులు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్ పరిధిలో అన్ని పార్లమెంట్ సెగ్మెంట్లలో బీఆర్ఎస్‌కు ఒకప్పుడు బలమైన నేతలు ఉండేవారు. పార్టీ అధినేత ఆదేశిస్తే చాలు దూసుకుపోయే క్యాడర్ కూడా ఉంది. కేసీఆర్‌ను ఈ క్యాడరే రెండు సార్లు అధికారంలో కూర్చోబెట్టారు. ఇప్పుడు వారే లోక్‌సభ ఎన్నికల దగ్గరకు వచ్చేసరికి ఎవరికి వారే యమునాతీరే అన్నట్టుగా పరిస్థితి మారింది. ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్నా నియోజకవర్గ స్థాయి నేతలు, బల్దియా కార్పొరేటర్లు, క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు ముందుకు కదలడం లేదట. కొంతమంది ఎమ్మెల్యేలు తూతూమంత్రంగా పని చేస్తున్నారని టాక్. ఈ పరిస్థితుల్లో బీఆర్ఎస్ అనుకున్న లక్ష్యం నెరవేరడం కష్టమేనని అంటున్నారు విశ్లేషకులు.

## బీఆర్ఎస్, కేసీఆర్‌పై ప్రజల్లో ఆదరణ పెరుగుతోందా.. ముఖ్యమంత్రి స్పందన ఇదే

**హైదరాబాద్:** సానుభూతి లేకున్నా ఎందుకో కొంత బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో ఆదరణ పెరిగిందనే అభిప్రాయం వస్తోంది. తద్వారా, మొన్నటి వరకూ ఊపు మీద ఉన్న బీజేపీపై కొంత ప్రభావం పడుతోందని అంటున్నారు. నిజమేనా!? "అవకాశం ఉంది సార్.. బీఆర్ఎస్ పడుకుంటే కాంగ్రెస్ మీద వ్యతిరేకతతో కాంగ్రెసేతర ఓటర్లు బీజేపీకి వెళ్లడానికి అవకాశం ఉంది. ఇది గమనించే.. రాజకీయంగా అనుకూల పరిస్థితి లేకపోయినా మొత్తానికే తుడిచిపెట్టుకపోయే పరిస్థితి ఉంటుందనే భయంతో యాత్ర మొదలు పెట్టాడు. పార్లమెంట్ ఎన్నికలైన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయి. ఓటు బ్యాంకును కాపాడుకోకపోతే రేపు పార్టీ ఉనికే ఉండదని కేసీఆర్ గ్రహించారు. గ్రామాల్లో వదులుకుంటే రేపు పార్టీ ఉండదనే వాస్తవాన్ని గుర్తించారు. బీఆర్ఎస్ నుంచి బీజేపీకి వలస పోయే ఓట్లను ఆపే ప్రయత్నం చేస్తున్నారు. తద్వారా, ఉన్న ఓటును నిలుపుకోవచ్చు. కొంత పెంచుకోవచ్చు. ఉన్న ఓట్లలో బీఆర్ఎస్ నుంచి వంద ఓట్లు బయటికి పోతుంటే.. 20నో 30నో మాకు వస్తే మిగిలిన 70 ఓట్లు బీజేపీకి పోతాయి. ఆ పార్టీ మనుగడ సాగిస్తుందా లేదా అనేది కాలం నిర్ణయిస్తుంది"అని అన్నారు.

### కేసీఆర్ ఆత్మవిశ్వాసం పెరిగిందా..

కేసీఆర్ ఆత్మ విశ్వాసం పెరిగినట్టుంది.. తాను బస్సు యాత్ర చేయడంతోనే రైతుబంధు నిధులు విడుదల చేశారని ఆయన అంటున్నారు అన్న ఆర్కే కామెంట్స్‌కు రేవంత్ స్పందిస్తూ.. "2018 వానాకాలానికి మేలో రైతు బంధు డబ్బులు వేయడం మొదలుపెట్టి సెప్టెంబరులో పూర్తి చేశాడు. 2019-20లో జూన్‌లో మొదలుపెట్టి డిసెంబరు వరకు వేశాడు. 2020-21లో జనవరిలో మొదలుపెట్టి అక్టోబరు వరకు వేశారు. మేం డిసెంబరులో మొదలుపెట్టి మే 7వ తేదీకి వంద శాతం పూర్తి చేశాం. మార్చి 31న ఆర్థిక సంవత్సరం ముగింపు కాగానే కేసీఆర్ చేసిన అప్పులకు రూ.27 వేల కోట్లు కట్టాల్సి వచ్చింది. ఈ ఐదు నెలల్లో కేసీఆర్ చేసిన అప్పులకు మిత్తి కింద రూ.30 వేల కోట్లు కట్టా" అని పేర్కొన్నారు.

# సంపాదకీయం

## భారత్ వెలిగిపోతోందా ?

ప్రధాని మోడీ, బిజెపి నాయకులు చెబుతున్నట్లుగా భారతదేశం ఈరోజు మునుపెన్నడూ లేనంతగా వెలిగిపోతున్న మాట నిజమేనా? ప్రపంచ దేశాలకు భారత్ ఒక రోల్ మోడల్‌గా ఉన్నదా? భారత దేశాన్ని అలాంటి ఉన్నత స్థితిలో నిలపడం ద్వారానే మోడీ విశ్వగురు అయ్యారా? ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే, వివిధ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సంస్థలు, వివిధ అంశాలలో తయారు చేసే వివిధ రకాల సూచీలను, ర్యాంకులను పరిశీలించాలి. దేశమంటే మట్టి కాదు మనుషులు అన్న గురజాడ సూక్తి ప్రకారం, ఒక దేశపు సమగ్ర అభివృద్ధి అంటే ఆ దేశ ప్రజల జీవన ప్రమాణాలలో, వారి స్థితిగతుల్లో, వారు అనుభవించే స్వేచ్ఛలో, సామాజిక గణాంకాల్లో, ఆర్థిక పరిస్థితుల్లో, వారు పొందే సూపరిపాలనలో అభివృద్ధిగా ఉంటుంది.మరి అటువంటి అంశాల్లో మన దేశం పరిస్థితి, మన దేశ ప్రజల పరిస్థితి ఎలా ఉందో ఒక పరిశీలన చేద్దాం. ఇటీవల మన ప్రధాని, మంత్రిగణం నోట్లోంచి తరచుగా వినిపిస్తున్న మాట "భారతదేశం ప్రపంచపు మూడవ అతి పెద్ద ఆర్థిక శక్తి కాబోతోంది". అవును జిడిపి పరంగా 189 దేశాల్లో మనది 3వ స్థానం. కానీ జిడిపి పరంగా తలసరి ఆదాయంలో మన దేశం ఈ 189 దేశాల్లో 140వ స్థానంలో ఉంది. ఇది అత్యంత తీవ్రంగా పెరుగుతున్న ఆర్థిక అసమానతలను సూచిస్తోంది. ఈదేశపు బడా కార్పొరేట్లను ప్రపంచ కుబేరులుగానూ, ఈ దేశ పేద, మధ్య తరగతి ప్రజనీకాన్ని కటిక దారిద్ర్యంలోకి నెట్టే విధంగానూ పాలకుల విధానాలున్నాయి అన్నమాట. ఆర్థిక స్వాతంత్ర్యంలో 178 దేశాల్లో 123వ స్థానం, మానవ వనరుల వినియోగ సూచీలో 152 దేశాలకు గాను 115వ స్థానంలో ఉండడం, ఉద్యోగ కల్పనలో 47 దేశాల్లో 42వ స్థానంలోను, ప్రజలపై ఉన్న అప్పుల భారంలో 189 దేశాలకుగాను 82వ స్థానంలోను, కనీస వేతనాల అమలులో 156 దేశాలలో 64వ స్థానంలోను, మరీ ముఖ్యంగా ఆధునిక బానిసత్వ సూచీలో 167 దేశాల్లో నాల్గవ స్థానంలో వుండడంపై విషయాన్నే ధ్రువీకరిస్తున్నాయి. పాలకుల స్వభావం ఆ ప్రభుత్వ ప్రాధమ్యాలలో స్పష్టంగా కనిపిస్తుంది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో 107 దేశాలకుగాను 94వ స్థానంలోనూ, తలసరి ఆరోగ్య వ్యయంలో 190 దేశాలకు గాను 141వ స్థానంలోనూ, ఎడ్యుకేషన్ ఇండెక్స్‌లో 191 దేశాలకు గాను 145వ స్థానంలో ఉండగా మిలిటరీ వ్యయంలో 186 దేశాలకు గాను మూడవ స్థానంలో ఉండడం ఈ పాలకుల విధానాల్లో డొల్లతనాన్ని, సామ్రాజ్యవాద దేశాల ఆయుధ తయారీ కంపెనీలకు లొంగుబాటును, పొరుగు సరిహద్దు దేశాలతో చెడిపోతున్న సత్సంబంధాలను సూచిస్తోంది. పాలకుల విధానాలే ప్రజల జీవన ప్రమాణాలను నిర్ధారిస్తాయి. ప్రపంచ ఆయుష్షు సూచీలో195 దేశాలకు గాను 125 వ స్థానంలో ఉండగా, ప్రపంచ మానవాభివృద్ధి సూచిలో 189 దేశాలకు గాను 131వ స్థానంలో ఉండడం, సాంఘికాభివృద్ధి సూచీలో 128 దేశాలకు గాను 117వ స్థానంలో ఉండడం, గ్లోబల్ యూత్ డెవలప్మెంట్ ఇండెక్స్‌లో 183 దేశాలకు గాను 134వ స్థానంలో ఉండడం, నవజాత శిశుమరణాల్లో 223 దేశాలకుగాను 113వ స్థానంలో ఉండడం, లింగ తారతమ్యంలో 144 దేశాలకు గాను 108వ స్థానంలో ఉండగా, లింగ వివక్షలో 188 దేశాలకు గాను 76వ స్థానంలో ఉండడం, ఇళ్ళు లేని వారి విషయంలో 52 దేశాలకు గాను 8వ స్థానంలో ఉండగా, పట్టణీకరణలో 199 దేశాలకు గాను 161వ స్థానంలో ఉండడం, క్వాలిటీ ఆఫ్ లైఫ్ ఇండెక్స్‌లో 56 దేశాలకుగాను 43వ స్థానంలో ఉండడం, క్వాలిటీ ఆఫ్ ఎయిర్ ఇండెక్స్‌లో 92 దేశాలకు గాను 84వ స్థానంలో ఉండడం పాలకుల వినాశకర విధానాలను సూచిస్తోంది. 5జి యుగంలోకి తీసుకెళ్తున్నాము, అందరికీ ఇంటర్నెట్ విస్తరించాము అని బాజాలు కొట్టుకుంటున్న మన దేశంలో, జనాభాలో ఇంటర్నెట్ వాడే వారి శాతం ప్రకారం ప్రపంచంలోగల 228 దేశాల్లో 141వ స్థానం లోనూ, అలాగే ఇంటర్నెట్ స్పీడ్‌లో 149 దేశాలకుగాను 89వ స్థానంలో ఉండడం దయనీయమైన వాస్తవాన్ని తెలియజేస్తోంది. ప్రపంచ సంతోష సూచీలో 156 దేశాలకు గాను 137వ స్థానంలో ఉన్న మన దేశం, ప్రపంచ శాంతి సూచీలో 163 దేశాలకు గాను 139వ స్థానంలో ఉండగా, ఉద్దేశపూర్వక జనహనన కేసుల్లో 219 దేశాలకుగాను రెండవ స్థానంలో ఉండడం, ట్రాఫిక్ ప్రమాదాల వలన జరిగే మరణాల్లో 180 దేశాలకు గాను రెండవ స్థానంలో ఉండడం, ఆత్మహత్యల రేటులో 176 దేశాలకు గాను 19వ స్థానంలో ఉండడం ఆందోళనకరం. "ఎక్కడ పుడితే బావుంటుంది" అనే అంశం మీద 80 దేశాల పౌరులపై చేసిన విశ్లేషణలో మన దేశానికీ 72వ ప్రాధాన్యత లభించింది. ప్రజా శ్రేయస్సు సూచికలో 149 దేశాలకు గాను 101వ స్థానంలో ఉండడం, ప్రజాస్వామ్య సూచికలో 112 దేశాలకు గాను 65వ స్థానంలో ఉండడం, చట్టబద్ధ పాలన సూచీలో 113 దేశాలకు గాను 68వ స్థానంలో ఉండడం, పత్రికా స్వేచ్ఛలో 180 దేశాలకు గాను 148వ స్థానంలో ఉండడం, పాలకుల ఫాసిస్టు పోకడలను, నిరంకుశ విధానాలను ప్రతిబింబిస్తోంది. పై గణాంకాలన్నీ ఐక్యరాజ్యసమితి, దాని అనుబంధ సంస్థలు, వరల్డ్ బ్యాంక్ లాంటి అంతర్జాతీయ సంస్థలు ఎంతో శాస్త్రీయంగా తయారు చేసినవే. వ్యవస్థీకృత సోషల్ మీడియా నెట్‌వర్క్, వాట్సాప్ యూనివర్సిటీ సహాయంతో ఫేక్ పోస్టుల ద్వారా, తమ లోప భూయిష్ట పాలనను అద్భుతమైన పాలనగా చిత్రీకరించు కుంటున్నారు కేంద్ర బిజెపి పాలకులు. తమకి తామే విశ్వగురు, 56 అంగుళాల ఛాతీ వంటి ప్రశంసలు ఇచ్చేసుకుంటున్నారు. దేశం వెలిగిపోతోందని నమ్మబలుకుతూ, ప్రజలకు వాస్తవాలు అర్థం కానివ్వకుండా వారిలో కులమతాల విద్వేషాలు నింపుతున్నారు. మరోసారి మందిరం ముసుగుతో అధికార పీఠం ఎక్కేస్తే, ఇక రానున్న ఐదేళ్లలో రాజ్యాంగ మౌళిక అంశాలను కూడా మార్చేసి, ఒకే దేశం, ఒకే పార్టీ, ఒకే మతం, ఒకడే రాజు–అన్న చందంలో అఖండ హిందూ సామ్రాజ్య స్థాపన వైపు దేశాన్ని తీసుకెళ్లే కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగిద్దామనుకుంటున్న వీరు ఒక్క విషయం మర్చి పోతున్నారు. నిప్పుని పొట్లం కట్టి జేబులో దాచే ప్రయత్నం చేస్తే, అది జేబుని దహించుకుంటూ బయటికొచ్చి తన ఉనికిని చాటుతుంది. అలాగే మెజారిటీ ప్రజల పరిస్థితి అత్యంత అధ్వానంగా ఉంటే, ఈ విషయాన్ని మరుగుపరిచి అంతా ఘనంగా ఉందంటూ నమ్మబలికే ప్రయత్నం ఎంత తీవ్రంగా చేసినా.. పై గణాంకాలు వాస్తవాన్ని ప్రపంచం ముందు ఆవిష్కరిస్తున్నాయి. వివిధ కీలక అంశాల్లో మన పాలకుల వైఫల్యాలను, నిర్లక్ష్యాన్ని, తప్పుడు ప్రాధాన్యతలను ఎత్తి చూపుతున్నాయి.ఈ గణాంకాలు సోషల్ మీడియా, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా వంటి సాధనాల ద్వారా విస్తృత జన బాహుళ్యానికి తక్షణం చేరాల్సిన అవసరం ఉంది. ప్రజలు నిన్ను నీ మాటలను బట్టి కాక, నీ చేతలను బట్టి అంచనా వేస్తారనే స్పృహ లేని ఈ పాలకులకు పై గణాంకాలను బట్టి జరుగుతున్న ఎన్నికల్లో తగిన శాస్తి తప్పకుండా జరుగుతుంది.

# ఔషధాల ధరలకు రెక్కలు



పేటెంట్ నిబంధనలకు ఇటీవల చేసిన సవరణ జెనరిక్ ఔషధ ఉత్పత్తికి అదనపు అడ్డంకులను సృష్టించింది. తద్వారా పేటెంట్ హెూల్డింగ్ కంపెనీలు ఎక్కువ కాలం పాటు గుత్తాధిపత్య ధరలను వసూలు చేయడానికి వీలు కల్పిస్తుంది. స్విట్జర్లాండ్, నార్వే, ఐస్‌లాండ్, యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్‌తో భారత ప్రభుత్వం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేసిన ఐదు రోజుల తర్వాత, సవరించిన నియమాలు 15 మార్చి, 2024న నోటిఫై చేయబడ్డాయి. బహుళజాతి ఫార్మా కంపెనీలు పేటెంట్ కొరకు భారత ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాయి. హుళజాతి ఫార్మాస్యూటికల్ కంపెనీలు భారతీయ మార్కెట్‌లో అధిక ధరలకు అనేక ఔషధాలను సులభతరంగా అమ్మడానికి కేంద్ర ప్రభుత్వం తన పేటెంట్ నిబంధనలను సవరించింది. పేటెంట్ అనేది కొత్తగా కనిపెట్టిన ఉత్పత్తులపై పెట్టుబడిదారీ కంపెనీలు అనుభవిస్తున్న గుత్తాధిపత్యం ఒక రూపం.

ఒక ఫార్మా కంపెనీ కొత్త ఔషధం కోసం పేటెంట్ పొందినప్పుడు, ఆ ఔషధాన్ని ఉత్పత్తి చేసి విక్రయించే ఏదైనా ఇతర కంపెనీ లేదా వ్యక్తి విక్రయించిన ప్రతి యూనిట్‌కు రాయల్టీ అని పిలువబడే రుసుమును పేటెంట్ హెూల్డింగ్ కంపెనీకి చెల్లించాలి. అందువలన, పేటెంట్లు పెట్టుబడిదారీ కంపెనీలు సృష్టించే ఏదైనా కొత్త ఉత్పత్తిపై గుత్తాధిపత్యాన్ని కొనసాగడానికి ఉపయోగ పడుతాయి. విపరీతమైన ధరలను వసూలు చేయడం, సమాంతర దిగుమతులను నిషేధించడం (చట్టబద్ధంగా విదేశాల్లో ఉత్పత్తి చేయబడిన పేటెంట్ ఉత్పత్తిని దిగుమతి చేసుకోవడం), ప్రత్యేకమైన లైసెన్సింగ్ ఒప్పందాల ద్వారా సరఫరాను పరిమితం చేయడం, ఆవిష్కరణలను కనిష్టంగా సవరించడం ద్వారా అసలు పేటెంట్ జీవితకాలానికి మించి పేటెంట్లను కొనసాగించడం, పేటెంట్ హెూల్డర్లు తమ గుత్తాధిపత్యాన్ని నిలుపుకోవడం కోసం సాధారణంగా చూసే పద్ధతులు. ఔషధ పరిశ్రమలో, ఇటువంటి పేటెంట్ విధానాలు ఔషధ తయారీదారులు దిగుమతి చేసుకున్న మందులకు అధిక ధరను వసూలు చేయడానికి వీలు కల్పిస్తాయి. వారు జనరిక్ ఔషధాల ఉత్పత్తికి అదనపు అడ్డంకులను సృష్టిస్తారు. ఇది దేశంలో ఔషధాల ధరలకు దారితీసే అవకాశం ఉంది. పేటెంట్ జీవితకాలం ముగిసినప్పుడు, ఇతర తయారీదారులు వారి స్వంత సాంకేతికతను ఉపయోగించి అదే ఔషధాన్ని ఉత్పత్తి చేయవచ్చు. ఇటువంటి మందులను జెనరిక్ మందులుగా సూచిస్తారు, ఇప్పుడు ఉత్పత్తిపై గుత్తాధిపత్యం ఏ ఉత్పత్తిదారుడు కలిగి ఉండనందున చాలా చవకగా ఉంటాయి.

పేటెంట్ నిబంధనలకు ఇటీవల చేసిన సవరణ జెనరిక్ ఔషధ ఉత్పత్తికి అదనపు అడ్డంకులను సృష్టించింది.తద్వారా పేటెంట్ హెూల్డింగ్ కంపెనీలు ఎక్కువ కాలం పాటు గుత్తాధిపత్య ధరలను వసూలు చేయడానికి వీలు కల్పిస్తుంది. స్విట్జర్లాండ్, నార్వే, ఐస్‌లాండ్, యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్‌తో భారత ప్రభుత్వం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేసిన ఐదు రోజుల తర్వాత, సవరించిన నియమాలు 15 మార్చి, 2024న నోటిఫై చేయబడ్డాయి. బహుళజాతి ఫార్మా కంపెనీలు పేటెంట్ కొరకు భారత ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాయి. భారత దేశంలోని పేటెంట్ వ్యవస్థ ఏదైనా భారతీయ పౌరుడు, ఇతర దేశాల వారు కూడా పేటెంట్ మంజూరు కాకముందే వ్యతిరేకతను దాఖలు చేయడానికి అనుమతిస్తుంది. దీన్నే 'ప్రీ గ్రాంట్ ప్రతిపక్షం' అంటారు. బహుళజాతి ఫార్మా కంపెనీలు ముందస్తు మంజూరు వ్యతిరేకతను అనుమతించడం ఇష్టం లేదు. కొత్త పేటెంట్ నియమాలు ఈ నిబంధనను గణనీయంగా తగ్గించాయి. ప్రతి సంవత్సరం సమాచారాన్ని అందించడానికి బదులుగా, పేటెంట్ పొందిన వ్యక్తి దానిని మూడు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే సమర్పించాలి. ఆర్జించిన ఆదాయంపై సమాచారం ఇవ్వాలనే నిబంధన పూర్తిగా తొలగించబడింది. అలాగే ఔషధం దిగుమతి చేసుకున్నదా అనే సమాచారం ఉంది. పేటెంట్ పొందిన వ్యక్తి భారత దేశంలో పేటెంట్ పని చేసిందో లేదో సూచించే పెట్టెను టిక్ చేయాలి. ఇది తప్పనిసరి లైసెన్సింగ్‌ను మరింత కష్టతరం చేస్తుంది. పేటెంట్ నిబంధనలలో ఇటీవలి సవరణలు భారతీయ ప్రజల ఖర్చుతో బహుళ జాతి కంపెనీల లాభాలను పెంచి మన దేశంలో అవసరమైన మందుల ధరలను గణనీయంగా పెంచే అవకాశం ఉంది.

# బిజెపి ఓటు బ్యాంకు రాజకీయాలు



దేశంలోని హిందువుల మాదిరే ముస్లింలలో కూడా కులాలు ఉన్నాయి. హిందువులకు ఓబీసీ రిజర్వేషన్లు కల్పించినప్పుడు ఆయా రాష్ట్రాల్లో ఉన్న ముస్లిం ఉపజాతులకు కూడా కేంద్ర ఓబీసీ జాబితాలో చోటు దక్కింది.దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల్లో ఓబీసీలుగా కొన్ని ముస్లిం కులాలు గుర్తించబడిన పుడు దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న ముస్లిం రిజర్వేషన్లపై బీజేపీ నేతలు ప్రత్యేకంగా అభ్యంతరం చెప్పడమెందుకు? అదేదీ లేకుండా దేశంలోని పౌరులకు దక్కే ఏ సదుపాయం కూడా ముస్లిం అనే వాడికి దక్కకూడదనే ఆలోచన కొందరు బీజేపీ నేతల ప్రకటనల్లో, మాటల్లో కనబడుతుంది. ఏ దేశంలోనైనా జనాభాపరంగా మైనార్టీ మతస్తులకు రాజ్యాంగపరంగా, పాలనపరంగా, మరిన్ని అదనపు హక్కులు, సదుపాయాలు, భాషా, సంస్కృతి పరిరక్షణ, జీవన భద్రతా హామీ ఉంటుంది. కానీ గత పదేళ్లుగా బీజేపీ పాలనలో ముస్లింలకు వ్యతిరేకంగా.. బీజేపీ దాని అనుబంధ సంస్థలు వారిలో భయాందోళన కలిగిస్తూ, వారి ఉనికిపై, డ్రస్‌పై ఆహార, సంస్కృతీ రీతులపై అనేక కల్పిత విష ప్రచారాలు చేస్తున్నారు. వారిని వలసవాదులుగా, చిత్రీకరిస్తున్నారు. తీవ్రవాదులుగా ముద్ర వేస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో వారిపై భౌతిక దాడులు జరుగుతున్నాయి. ఇళ్ళను, దుకాణాలను, మసీదులను బుల్డోజర్లతో కూలగొడుతున్నారు. దీంతో మన దేశంలో మైనార్టీ మతస్థులు ప్రత్యేకంగా ముస్లింలు ఈ దేశ పౌరులుగా ధైర్యంగా తలెత్తుకొని నిలబడలేకపోతున్నారు. ప్రతి దినం ఏదో ఒక చోట ఇబ్బందులు పడుతున్నారు. వారి బ్రతుకులపై, భావ ప్రకటనా స్వేచ్ఛపై అభద్రతను ఎదుర్కొన్నారు. పదేళ్లయ్యాక, ఇప్పుడు కూడా ఎన్నికల ప్రచారంలో ముస్లింలే బలి పశువులు అవుతున్నారు. గెలుపే లక్ష్యంగా మత విద్వేషాలను రెచ్చగొట్టేలా సాక్షాత్తు దేశ ప్రధాని మాట్లాడుతున్నారు. పౌరులను ఒకేలా చూడాలని చెప్పాల్సిన కేంద్ర హెూం మంత్రి కూడా అదే బాటలో నడుస్తున్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని లేని విషయాలను వక్రీకరించి అసత్యాలను ప్రచారం చేస్తున్నారు. దేశంలో కాంగ్రెస్‌ను ఓడించడానికి ముస్లింలను పావులుగా చేసుకొని వాడుకుంటున్నారు. మాజీ ప్రధాని మన్ మోహన్ సింగ్‌పై సోనియా, రాహుల్ గాంధీలపై వ్యక్తిగతంగా నిందలు మోపుతున్నారు. కాంగ్రెస్ ఈ సారి అధికారంలోకి వస్తే, హిందువుల ఆస్తులు లాక్కొని ముస్లింలకు పంచుతారని, హిందువుల ఇంట్లో రెండు ఉద్యోగాలు ఉంటే ఒకటి ముస్లింలకు అప్పగిస్తారని, హిందూ మహిళల బంగారం, మంగళసూత్రాలు లాక్కొని వలసవాదులకు పంచుతారని మొన్న రాజస్థాన్ ఎన్నికల సభలో ఈ దేశ ప్రధాని నోట పలకడం విస్మయాన్ని కలిగిస్తుంది. ఈ వ్యాఖ్యల్లో ముస్లింలు పరాయివాళ్ళన్న అర్థం సూచనప్రాయంగా దాగి ఉంది. ఇలా సామాన్య హిందూ జనం మెదళ్ళలో భయాన్ని, ముస్లింల పట్ల ద్వేషాన్ని పెంచేలా రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు పలకటం ఘోరమైన విషయం. మత ప్రాతిపదికన ఉద్యోగ, విద్యా అవకాశాల్లో ఎవరికీ రిజర్వేషన్లు ఉండకూడదనేది బీజేపీ వాదన. అయితే, ముస్లింలలోని పేదలు ఈ దేశంలో పేదలు కాదా? అందుకే వారికి మిగతా పేదల వలె అవకాశాలు కల్పించాలి. గంపగుత్తగా ముస్లిం అన్నవాడికి దేశంలో ఇలాంటి రాయితీలు ఉండకూడదు అనే వాదనలు సరైనవి కావు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు వారిని వెనుకబడిన తరగతులుగా భావించి రిజర్వేషన్ కల్పించాయి. ప్రస్తుతం ఆ సదుపాయాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడులో ఉన్నాయి. దీనిపై ఆయా రాష్ట్ర ప్రజలకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్రమంత్రులకే ఇది నచ్చడం లేదు. కాంగ్రెస్ పాలనలో 2004లో ఆనాటి ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టిన 4 శాతం రిజర్వేషన్లను చూపి కాంగ్రెస్‌ను గెలిపిస్తే దేశమంతటా ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తుందని బీజేపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచి ముస్లింలకు రిజర్వేషన్ కల్పించిందని మోదీ మధ్యప్రదేశ్‌లోని సభలో అన్నారు. కానీ నిజానికి కర్ణాటకలో ముస్లింలకు రిజర్వేషన్లు 1995లోనే దేవెగౌడ హయాంలోనే. ఇప్పుడు కర్ణాటకలో దేవగౌడ పార్టీ జేడీఎస్‌తో బీజేపీ ఎన్నికల పొత్తుకట్టింది. ఈ విషయాలు తెలిసి కూడా ప్రధానమంత్రి కాంగ్రెస్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. కర్ణాటక వలె తెలంగాణలో కొనసాగుతున్న రిజర్వేషన్లపై కూడా అమిత్ షా అభియోగాలు మోపుతున్నారు. ఈ మాటలను బట్టి ముస్లింలపై వారికి ఎంత అకారణ ద్వేషముందో అర్థం అవుతుంది. రాష్ట్రాల్లో రిజర్వేషన్ లేని గుజరాత్, మధ్యప్రదేశ్, యూపీల్లో కూడా పెద్ద మొత్తంలో ముస్లింలకు కేంద్ర జాబితాలో విద్యా, ఉద్యోగ విషయాల్లో రిజర్వేషన్ లభిస్తుంది. ఇదే ప్రాతిపదికన ముస్లింలలో కూడా పేద, వెనుకబడిన వారిని కూడా కులాల వారీగా గుర్తించి రిజర్వేషన్లు అందించవచ్చు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు వద్దనుకున్నప్పుడు వారిని కూడా వర్గీకరించి అర్హులకు ఈ సదుపాయాన్ని అందించవచ్చు. ఈడబ్ల్యూఎస్ కోటాలో ముస్లింలకు రిజర్వేషన్ లభిస్తుంది కదా! అనడం కూడా అన్యాయమే. జనాభా రీత్యా దేశంలో ఉన్నత కులాల వారి సంఖ్య, ముస్లింల సంఖ్య దాదాపు సమానమే అయినా అగ్రకుల హిందువుల్లో పేదల కన్నా ముస్లింలలో పేదలు ఎక్కువగా ఉంటారు. అందువల్ల ముస్లింలు ఈడబ్ల్యూఎస్ కోటాలో హిందూ అగ్రకుల పేదలతో పోటీ పడలేరు. వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులకు బీసీ రిజర్వేషన్లే సరిపోతాయి. ఓబీసీ జాబితాను ఆధారం చేసుకుని రాష్ట్రంలో కూడా ముస్లిం ఉపజాతుల గణన చేపట్టి రాష్ట్ర రిజర్వేషన్లలో వారికి స్థానం కల్పించాలి. దేశ జనాభాలో ముస్లింలు అంతర్గత భాగం. వారి సమస్యలను కూడా పరిష్కరించే దిశగా పాలన ఉండాలి అనే ఆలోచన పాలకులకు రావాలి. దేశాన్ని పాలించడం కన్నా మత సామరస్యం దేశ సమైక్యత ముఖ్యమైనవి. ఓట్ల కోసం మనుషుల్లో మత వైషమ్యాలను రెచ్చగొడితే గెలుపు సంగతేమో కానీ దేశం అల్లకల్లోలం అవుతుంది.

# ఐక్యతకు ప్రతీక ఇయు

యూరోపియన్ యూనియన్ (ఇయు) పౌర సమాజం 09 మే రోజున 'యూరోప్ దినోత్సవాన్ని (యూరోప్ డే)' ఘనంగా నిర్వహించుకోవడానికి యూరోప్ దేశాలు సిద్ధంగా ఉన్నాయి. యూరోప్ ప్రాంతంలో 44 దేశాలు ఉండగా, యూరోపియన్ యూనియన్‌లో జర్మనీ, ఫ్రాన్స్, స్పేయిన్, స్వీడెన్, డెన్మార్క్, బెల్జియమ్, బర్గేరియా లాంటి 27 దేశాలు మాత్రమే సభ్యులుగా ఉన్నారు. 2002లో ఈయూ దేశాలు 'యూరో' కరెన్సీని ఆమోదించి అమలులోకి తేవడం ఓ గొప్ప విశేషం. యూరోప్ సమాజం అనేక స్థాయిల్లో సమావేశాలు ఏర్పాటు చేసుకొని, గతాన్ని విశ్లేషించుకొని రేపటి వెలుగుల కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం జరుగుతుంది. ఇయూ పార్లమెంట్, కమీషన్, ఇతర ప్రముఖ సంస్థలతో పాటు ప్రపంచ పౌరసమాజం కూడా యూరోప్ దినం పాటించుట ఆనవాయితీగా వస్తున్నది. యూరోప్‌లో రాజకీయ ఏకీకరణ కోసం 09 మే 1950 రోజున ప్రయత్నించిన 'రాబర్ట్ షుమన్' ప్రతిపాదించిన 'షూమన్ డిక్లరేషన్'కు గుర్తుగా 09 మే రోజున 'యూరోప్ డే'గా 1985 నుంచి నిర్వహించుట జరుగుతున్నది. షూమన్ ప్రతిపాదనలతోనే 'యూరోపియన్ యూనియన్' భావన మ్నెలకెత్తింది. యూరోప్‌లోని ఫ్రెంచ్, జర్మనీ దేశాలు బొగ్గు, స్టీల్ పరిశ్రమలను ఏకం చేసి "యూరోపియన్ కోల్ అండ్ స్టీల్ కమ్యూనిటీ' నీడన చేర్చి ఉత్పత్తులు చేయడం 18 ఏప్రిల్ 1951న ప్రారంభమైంది. యూరోప్ దినం వేదికగా యూరోపియన్ సమాజం చర్చలు, ఉపన్యాసాలు, నాటికలు, కచేరీలు, వేడుకలు లాంటి పలు కార్యక్రమాలను ఏర్పాటు చేస్తారు. ఆధునిక యూరోపియన్ సమాజం ముందున్న సవాళ్ళను విశ్లేషిస్తూ, ప్రజాక్షేమం వైపుకు ప్రగతి దారులు వేయుటకు కృషి చేయటం జరుగుతుంది. 29 జూన్ 1985న యూరప్ డే, యూరోప్ పతాకం కూడా అమోదించుట జరిగింది. 'యూరోప్‌లో శాంతి, ఐక్యత (పీస్ అండ్ యునిటీ ఇన్ యూరోప్)' కోసం 05 మే రోజున 'కౌన్సిల్ ఆఫ్ యూరోప్', 09 మే రోజున 'యూరోపియన్ యూనియన్' ఆవిర్భావ ఉత్సవాలు జరుపుకుంటారు.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



# స్థానిక వార్తలు

## అనంతగిరిలో కాంగ్రెస్ నాయకుల విస్తృత ప్రచారం



**వాస్తవ నేస్తం,అనంతగిరి:** మండలంలోని చన్నుపల్లి, పాలవరం, పాలవరం తండా, కిష్టాపురం గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపుకై గడప గడపకు ప్రచారంలో పాల్గొని హస్తం గుర్తుకు ఓటు వేసి మన అనంతగిరి మండలం నుండి అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలను అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి కోరారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు కొండపల్లి వాసు, ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు, జడ్పిటిసి ఉమా శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు బుర్ర పుల్లారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, సిపిఎం మండల కార్యదర్శి సూర్యనారాయణ, డేగ కొండయ్య, ఈదుల కృష్ణయ్య, వెంపటి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ రెడ్డి, జ్ఞానేందర్ రెడ్డి, పాలారం గ్రామ శాఖ రామకోటయ్య, చన్నుపల్లి గ్రామ శాఖ ముస్కు మధుసూదన్ రెడ్డి, చన్నుపల్లి మాజీ సర్పంచ్ కుమ్మరి గురవయ్య, పాలారం తండా గ్రామ శాఖ హటియ నాయక్, మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో జోరుగా చేరికలు




**వాస్తవ నేస్తం,ఏర్గట్ల:** మండల కేంద్రానికి చెందిన కుమ్మరి, మేదరి, సంఘల సభ్యులు బుధవారం మోర్తాడ్ ప్రజా నిలయంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డి ఆధ్వర్యములో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమములో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శివనోళ్ల శివకుమార్, బద్దం లింగారెడ్డి, ఒర్సు రాములు, గ్రామా కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీ-10 ఛాంపియన్'గా నాగంపేట్



**వాస్తవ నేస్తం,ఏర్గట్ల:** మండలంలోని గుమ్మిర్యాల్ లో బచ్చు శివానంద్ స్మారకార్థం టీ-10 పేరుతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీల్లో చాంపియన్ గా నిలిచిన నాగంపేట టీమ్ కు ప్రథమ బహుమతి కింద రూ.20 వేల నగదు, మెమోంటోను, రన్నరప్ నిలిచిన గుమ్మిర్యాల్ టీమ్'కు రూ.10వేలు, మెమోంటోను టోర్నీ నిర్వాహకుడు బచ్చు శంకర్ అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. క్రీడలతో ఇరువురి జట్ల క్రీడాకారుల మధ్య స్నేహ బంధం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమ రాజారెడ్డి, ఎంపీటీసీ బొల్లి శంకర్, నాగేంద్ర నగర్ సర్పంచ్ మంజులబాలాజీ గౌడ్, జెనీవా ఆసుపత్రి వైద్యుడు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇరుగు నవీన్ కు ప్రశంస జ్ఞాపిక అందజేత

**వాస్తవ నేస్తం,బోనకల్:** ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా సంకల్ప స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో ఖమ్మం, లోని కోణార్క్ హోటల్ నందు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తలసేమియా చిన్నారులు ఆటలతో అలరించారు, ఎవరికీ తక్కువ కాకుండా మేము ఈ సమాజంలో ఉన్నత స్థాయిలో ఎదగగలంఅని వారు చాటి చెప్పారు, అనేక సార్లు రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ



ఎంతో మంది ని రక్త దానం చేసే దిశ గా తాను కృషి చేస్తూ, బోనకల్ యువత అనే పేరు తో.. మండల జిల్లా పరిధిలో ఎన్నో రక్త దానం కార్యక్రమాలు చేస్తున్న వ్యక్తి మండల పరిధి లోని గోవిందాపురం(ఎల్) గ్రామం నకు చెందిన ఇరుగు నవీన్ ను నిర్వాహకులు ప్రశంస జ్ఞాపిక అందజేసి అభినందించారు. నవీన్ మాట్లాడుతూ .. 21రోజులకు ఒకసారి రక్తం మార్పిడి చేయకుంటే తలసేమియ చిన్నారులు చనిపోయే ప్రమాదం ఉంది అని. దీన్ని దృష్టిలో ఉంచుకొని తన మిత్రుల, సహచరుల సహాయంతో రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్టు నవీన్ తెలిపారు. ప్రతి ఒక్కరూ రక్త దానం చేయాలని వీటి మీద అవహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అనిత, రవి, వంశీ, సందీప్, రితన్య హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ గెలుపు ఖాయం:

## బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ

**వాస్తవ నేస్తం,కోటగిరి:** జహీరాబాద్ లో ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్ గెలుపు ఖాయమని బీబీ పాటిల్ కు భారీ మెజారిటీ ఇవ్వటమే తమ లక్ష్యం అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం యాద్గార్ పూర్, ఎత్తోండ గ్రామాలలో ఉపాధి హామీ పనుల వద్ద బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఉపాధి కూలీలకు కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించిన ఆయన రాబోయే రోజుల్లో చేపట్టబోయే పథకాలపై ఏర్పాటుచేసిన మేనిఫెస్టోను వారికి చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీజేపీ పార్టీలో కుటుంబ పాలన ఉండదని నరేంద్ర మోడీకి దేశ ప్రజలే కుటుంబమని అన్నారు. దేశ ప్రజల బాగు కోసం నరేంద్ర మోడీ నిరంతరం పాటుపడుతున్నారని చెప్పారు. దేశ ప్రజల కోసం నిస్వార్థంగా, నిర్విరామంగా, నిజాయితీగా అవినీతిరహితంగా పనిచేస్తున్న మోడీని గ్రామ గ్రామాన ప్రజలందరూ బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. దేశ ప్రజలందరూ మోడీని తమ కుటుంబ పెద్దగా భావిస్తున్నారని మరోసారి నరేంద్ర మోడీని ప్రధానిని చేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ఉంటే భారత దేశ భవిష్యత్తు, దేశ యువకుల భవిష్యత్తు బాగుంటుందని ప్రజలు నమ్ముతున్నారని చెప్పారు. కరోనా కష్టకాలంలో ఒక్కొక్కరికి 8 వేల రూపాయలు విలువచేసే కరోనా వ్యాక్సిన్ ను 40 కోట్ల మంది దేశ ప్రజలకు నరేంద్ర మోడీ ఉచితంగా అందించారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో 150 రూపాయలు ఉన్న ఉపాధి కూలీల రోజువారి వేతనాన్ని 300 రూపాయలకు బిజెపి ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలలో 1300 రూపాయలు ఉన్న వడ్ల ధర ప్రస్తుతం 2200 రూపాయలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం పెంచిందని చెప్పారు. గ్రామపంచాయతీల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వమే పూర్తి నిధులు ఇస్తుందని, జిపి ట్రాక్టర్లు, వైకుంఠధామాలు, నర్సరీల నిర్వహణ, హరితహారం మొక్కల పెంపకంలో కూడా



కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం ఉందని గుర్తు చేశారు. దేశం కోసం మోడీ 24 గంటలు పనిచేస్తున్నారని ఆయన కోసం మనం మన ఓటు ఆయనకు వేసి రుణం తీర్చుకుందామని చెప్పారు.

**బీబీ పాటిల్ గెలుపు తోనే జహీరాబాద్ కు మహార్దశ..**

గత పదేళ్లుగా జహీరాబాద్ ఎంపీగా ఉన్న బీబీ పాటిల్ వల్లే జహీరాబాద్ నియోజకవర్గానికి జాతీయ రహదారులు, గ్రామీణ మండల స్థాయి రహదారులు, బోధన్ బీదర్ రైల్వే లైన్ మంజూరు అయ్యాయని చెప్పారు. బిబి పాటిల్ సేవా గుణం ఉన్న మృదు స్వభావి అని, ఎవరికైనా కష్టం ఉందని తనకు తెలిస్తే చలించిపోయి వెంటనే సహాయం చేస్తారని చెప్పారు. రాజకీయాల్లోకి రాకముందే బిబి పాటిల్ హెల్త్ క్యాంపులు పెట్టి పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించారని, కరోనా కష్టకాలంలో జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరికీ బిబి పాటిల్ ఉచితంగా ఇమ్యూనిటీ కిట్లు అందించారని గుర్తు చేశారు. ముచ్చటగా మూడోసారి జహీరాబాద్ ఎంపీగా బీబీ పాటిల్ గెలుపు ఖాయమని ఆయనకు భారీ మెజారిటీ ఇచ్చే లక్ష్యంతోనే బిజెపి శ్రేణులు పనిచేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ కోటగిరి మండల అధ్యక్షుడు ఏముల నవీన్, మండల బిజెపి జనరల్ సెక్రెటరీ విలాస్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్లవ్వ, కోటగిరి యువ మోర్చ అధ్యక్షుడు గుంజరీ జగదీష్ ,కోటగిరి బీజేపీ ఉపాధ్యక్షుడు కామలవార్ శంకర్,గ్రామ బీజేపీ అధ్యక్షుడు బోనిగ్ శ్యామ్ సుందర్, యాద్గార్పూర్ బూత్ అధ్యక్షులు హనుమంతు, జనరల్ సెక్రెటరీ సంగెమ్ శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు వాసు, బోధన్ సాయికుమార్, సీనియర్ నాయకులు సాయ గౌడ్,డాన్ రాజు, మామిడి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం





**దేశాభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం**

**కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు**

**వాస్తవ నేస్తం,కోదాడ:** కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు పేర్కొన్నారు. నల్గొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు. రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బుధవారం పట్టణంలోని 12,34 వార్డుల్లో కౌన్సిలర్లు గుండపునేని. నాగేశ్వరరావు, గంధం. యాదగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. గత పదేళ్లుగా రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించాయని పెరిగిన ధరలతో సామాన్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీఅభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగవీటి. రామారావు, డిసిసి ఉపాధ్యక్షులు పార. సీతయ్య, సీనియర్ నాయకులు మహబూబ్. జానీ, వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావు,కౌన్సిలర్లు గంధం యాదగిరి, గుండపునేని నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు ముత్యాలు, కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, అంబటికర్ర శ్రీను, చందా నిర్మల, నెమ్మది దేవమని, గుండు అనురాధ, గుండెపంగు రమేష్, కుడుముల లక్ష్మీనారాయణ, కాంపాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలట్ గడువు పొడిగింపు

**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** పార్లమెంటు ఎన్నికల వీధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునే విధంగా మరో రెండు రోజుల పాటు గడువును పొడిగిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకొనే



విధంగా మరో రెండు రోజుల గడువు పొడిగిస్తున్నట్టు వెల్లడించారు. కొత్తగా పోస్టల్ బ్యాలెట్ ఓటు కొరకు నమోదు చేసుకొనడానికి వీలులేదని, నిర్ణీత సమయములో నమోదుచేసుకుని, పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోలేని వారికి ఈ అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించిందని ఆమె తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్'లో ఈ నెల 10వ తేదీ వరకూ పోస్టల్ బ్యాలెట్లు సమర్పించవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, అత్యవసర విభాగ ఉద్యోగులు అందరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోని వారు తమ ఓటు హక్కును ఫెసిలిటేషన్ సెంటర్లో ప్రజాస్వామ్య బద్ధంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించిన ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్

**వాస్తవ నేస్తం,బోనకల్:** మండల పరిధిలో గల చిన్న బీరవల్లి మండల పరిషత్ పాఠశాల యందు త్వరలో జరగబోవు పార్లమెంటు ఎన్నికల కు స్కూల్ ఆవరణలో ఓటర్లకు ఎలక్షన్ ఆఫీసర్స్ కు కావలసిన అన్ని వసతులు సమకూర్చారా లేదా అని పరిశీలనకు వచ్చిన మధిర నియోజకవర్గ సెక్టార్ ఆఫీసర్ ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ పి శ్రీనివాసరావు




పరిశీలించారు ఎలక్షన్ జరుగు రూంలో సీసీ కెమెరాలు ఫిట్ చేశారా లేదా మంచినీటి సౌకర్యాన్ని టాయిలెట్ సౌకర్యాన్ని కల్పించరాలేదా అన్ని కలియతిరిగి పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని సౌకర్యాలను చాలా చక్కగా చేపించారు అని పాఠశాల హెడ్మాస్టర్ ఎం నాగమణి ని మరియు వర్క్ పూర్తి చేసిన కాంట్రాక్టర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఏ. అజయ్ కుమార్, హెడ్మాస్టర్ నాగమణి, అంగన్వాడీ టీచర్, మర్సకట్ల మరియమ్మ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# ఒక్క మామిడి చెట్టుకు 5 ఏసీలు!



ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. వేసవికాలం కావడంతో భానుడు భగ్గుమంటున్నాడు. దీంతో వేడిని తట్టుకునేందుకు చాలామంది ఏసీ గదుల్లో కాలం గడుపుతున్నారు. అయితే ఏసీలో ఎక్కువసేపు ఉండడం ఆరోగ్యానికి మంచిది కాదు. ఎక్కువసేపు ఏసీలో ఉంటే కాళ్ళు నొప్పులు, కండరాలు పట్టేయడం వంటి సమస్యలు వస్తాయి.అలానే శ్వాసకోశ వ్యాధులతో బాధపడే వాళ్ళు ఏసీల్లో ఉండడం చాలా ప్రమాదకరం. అందుకే ఏసీల కంటే ఎక్కువ చల్లధనాన్ని అందిచే మామిడి చెట్టును ఈ ప్రకృతి మనకి అందించింది. ఐదు ఏసీలు 1000 గంటల సమయం పాటు అందించే చల్లధనాన్ని ఒక్క మామిడి చెట్టు అందించగలదని పలు అధ్యయనాల్లో వెల్లడైందని నిపుణులు తెలుపుతున్నారు. 50 సంవత్సరాలు వయసు కలిగిన మామిడి చెట్టు తన జీవితకాలంలో 81 టన్నుల కార్బన్ డయాక్సైడ్ పీల్చుకుంటుందని.. అలానే 271 టన్నుల ఆక్సిజన్‌ను విడుదల చేస్తుందని నిపుణులు పేర్కొన్నారు. కనుక క్లోరో ఫ్లోరో కార్బన్లను విడుదల చేసి పర్యావణాన్ని నాశనం చేసే ఏసీల వాడకాన్ని తగ్గించమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలానే ఒక మామిడి చెట్టును పెంచి ఆరోగ్యకరమైన చల్లధనాన్ని ఆస్వాదించమని పర్యావరణ నిపుణులు సూచిస్తున్నారు.

# ఈ ఆకులు తిన్నారంటే డయాబెటిస్ పరార్..



మన చుట్టూ ఎన్నో రకాల చెట్లు, మొక్కలు ఉంటాయి. ఈ చెట్లు, మొక్కల ఆకులు, పువ్వులు, పండ్లు ఆహారంతో సహా అనేక ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. చాలా వరకు ఆకులను జంతువులకు మేతగా వేస్తుంటారు. అనేక ఔషధ గుణాలు కలిగిన కొన్ని ఆకులు అనేక వ్యాధుల చికిత్సలో ఉపయోగపడతాయి. వాటిని సరిగ్గా ఎలా ఉపయోగించాలో కాస్త తెలుసుకుంటే చాలు. మరి ఆ ఆకులు ఏవో, ఎలా వాడాలో తెలుసుకుందాం. బే ఆకు: ఈ ఆకు ఆహార రుచిని పెంచుతుంది. అంతే కాదు గుండెని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. కడుపు నొప్పిని తగ్గించి, మలబద్ధకాన్ని తొలగిస్తుంది. అలాగే డయేరియా నుండి ఉపశమనం కలిగిస్తుంది. మధుమేహానికి కూడా ఈ ఆకులు ప్రయోజనకరంగా ఉంటాయి.కరివేపాకు..: ఈ ఆకు ఆహారానికి మంచి సువాసన ఇవ్వడమే కాకుండా, గ్లూకోజ్‌ను నియంత్రిస్తుంది. ఐరన్ పుష్కలంగా ఉండే ఈ ఆకు రక్తహీనతను తొలగిస్తుంది. అలాగే హిమోగ్లోబిన్‌ను పెంచుతుంది. రక్తహీనతతో బాధపడుతున్నట్లయితే ఈ ఆకులను తీసుకోవడం చాలా ముఖ్యం.కొత్తిమీర ఆకులు..: కొత్తిమీర వంట రుచిని, వాసనను మెరుగుపరచడమే కాకుండా విటమిన్లు ఎా, జ, జు లను కూడా అందిస్తుంది. కొత్తిమీర తినడం వలన కంటి చూపును మెరుగుపడుతుంది. అలాగే రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. రక్త కణాలను ప్రభావవంతంగా చేస్తుంది. అలాగే రక్తాన్ని పెంచడానికి దోహదపడుతుంది. మెంతి ఆకులు..ాలామంది మెంతి ఆకు కూరను తినేందుకు ఇష్టపడరు. కానీ ఇది గుండెపోటుకు కారణమయ్యే కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. మధుమేహాన్ని తగ్గిస్తుంది. అలాగే ఇన్సులిన్ స్రావాన్ని పెంచుతుంది. అంతే కాదు రక్తం గడ్డకట్టడాన్ని కూడా మెరుగుపరుస్తుంది.

# ఈ పండ్లతో కొవ్వు కరగడం ఖాయం



అధిక కొలెస్ట్రాల్ సైలెంట్ కిల్లర్ లాంటిది. ఇది మెల్లగా మనిషి ప్రాణాన్ని తీసేస్తుంది. అయితే శరీరంలో కొలెస్ట్రాల్ పెరిగితే కచ్చితంగా మందులు వాడాలి. వీటితోపాటు అధిక కొవ్వు ఉన్న పదార్థాలు మరియు క్యాలరీలకు సంబంధించిన ఆహారం తీసుకోకూడదు. అలాంటివారు పీచు పదార్థాలు ఎక్కువగా ఉన్న ఆహారం మరియు ఆహారంలో ధాన్యాలను ఎక్కువగా తీసుకోవాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.అయితే ఈ వేసవిలో ధాన్యాలు తినడంతో పాటు కొన్ని పండ్లను కూడా ఆహారంలో తీసుకుంటే శరీరంలో అధిక కొవ్వు కొద్ది రోజుల్లోనే కరిగిపోతుందట. మరి అవేంటో ఇప్పుడు మనం తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. వేసవికాలంలో ఎక్కువగా లభించే పండ్లలో మామిడిపండు ఒకటి. ఈ మామిడి పండును తినడం వలన శరీరంలో ఉన్న అధిక కొలెస్ట్రాలను తగ్గించుకోవచ్చు. అయితే మామిడి పండులో చాలా ఉపయోగకరమైన విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్ వంటివి ఇందులో అధికంగా ఉంటాయి. వీటి ద్వారా శరీరంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. అలాగే మామిడిపండ్లలో ఫైబర్ అధికంగా ఉండడం వలన ఇది జీర్ణ ఆరోగ్యాన్ని చక్కగా మెరుగుపరుస్తుంది. వేసవి కాలంలో అరటిపండును ప్రతిరోజు తినడం వలన రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ నుంచి బయటపడే అవకాశం ఉంటుంది. అలాగే అరటి పండ్లు , యాంటీ ఆక్సిడెంట్లు మరియు ఫైబర్ అధికంగా ఉంటాయి. వీటివల్ల గుండె జబ్బులు వంటి ప్రమాదాన్ని తగ్గిస్తాయి. పండిన బొప్పాయిలో పపైన్ అనే సమేళనం ఎక్కువగా ఉంటుంది. దీని ద్వారా జీర్ణ సమస్యల నుంచి విముక్తి కలుగుతుంది. వాటితోపాటు శరీరంలో అధిక కొలెస్ట్రాలను తగ్గించడానికి ఇది ఎంతగానో సహాయపడుతుంది. అలాగే పండిన బొప్పాయిలో ఫైబర్ విటమిన్లు మరియు మినరల్స్ ఎక్కువగా ఉంటాయి.దీని ద్వారా ఇది ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఎండు ద్రాక్షలో ఫ్యూనికాలాజిన్ మరియు పాలి ఫైనల్స్ అనే సమ్మేళనాలు ఇందులో ఉన్నాయి. వీటి ద్వారా ఎల్.డి.ఎల్ అనే కొలెస్ట్రాలను తగ్గించడానికి ఇది ఉపయోగపడుతుంది. ఎండు ద్రాక్ష గుండెజబ్బులు వచ్చే ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.కొలెస్ట్రాలను తగ్గించడంలో ఉత్తమమైన పండు అంటే ఆపిల్ అని చెప్పాలి .అయితే ఈ ఆపిల్ పండులో కరిగే ఫైబర్ , ఫెక్టిన్ ఉంటుంది. ఇక ఇది ఎల్డిఎల్ అనే కొలెస్ట్రాల్ సాయిని తగ్గించడం కోసం ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. వీటితోపాటు దీనిలో ఆంటీ ఆక్సిడెంట్లు ఉండడం వలన గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఇది ఎంతగానో తోడ్పడుతుంది. వేసవికాలంలో ద్రాక్షను ఎక్కువగా తీసుకోవడం వలన ఈ పండులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో ఉండే అధిక కొలెస్ట్రాల్ సాయిని తగ్గించడానికి ఉపయోగపడుతుంది. అలాగే శరీరంలోని వాపులను కూడా ఇది తగ్గిస్తుంది.

# ఆస్తమాకు శాశ్వత చికిత్స ఉందా ?




ఆస్తమా ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన శ్వాసకోశ సమస్యగా మిగిలిపోయింది. భారతదేశంలో కూడా ప్రతి సంవత్సరం ఈ వ్యాధి కేసులు పెరుగుతున్నాయి. ఆస్తమా ఒక ప్రమాదకరమైన వ్యాధి. దీన్ని సకాలంలో నియంత్రించకపోతే, అది మరణానికి కూడా కారణం కావచ్చు. చాలా సందర్భాలలో, ప్రజలు ఈ వ్యాధి లక్షణాలను గుర్తించలేరు. ఇది సాధారణ దగ్గు లేదా శ్వాస సమస్యగా భావించి ప్రజలు దీనిని విస్మరిస్తారు. దీంతో ఈ వ్యాధి నానాటికీ పెరుగుతోంది. సమస్య తీవ్రరూపం దాల్చినప్పుడు రోగులు వైద్యుల వద్దకు వెళ్లి చికిత్స తీసుకుంటారు. కానీ ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే ఆస్తమా అనేది శాశ్వత చికిత్స కాదు. ఈ వ్యాధిని మాత్రమే నియంత్రించవచ్చు. ఈ వ్యాధి వచ్చిన తర్వాత, అది ఎప్పటికీ తగ్గదు. ఆస్తమా అంటే ఏమిటి, అది ఎందుకు వస్తుంది, దానికి శాశ్వత నివారణ ఎందుకు లేదు ? ఆస్తమా అనేది ఊపిరితిత్తుల వ్యాధి అని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఇందులో శ్వాసనాళం వాపు మొదలై తగ్గిపోతుంది. దీని కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడుతుంది. శ్వాసనాళంలో శ్లేష్మం రావడం ప్రారంభమవుతుంది. ఈ సమస్య కొనసాగితే ప్రాణాంతకం కూడా కావచ్చు. ఆస్తమా ఏ వయసులోనైనా వస్తుంది. కానీ పిల్లలు, వృద్ధులు ఈ వ్యాధిబారిన పడే అతిపెద్ద బాధితులు. దేశంలో ఆస్తమా కేసులు నిరంతరం పెరుగుతున్నాయి. పెరుగుతున్న కాలుష్యం ఈ వ్యాధి కేసులు పెరగడానికి ప్రధాన కారణం.

ఈ వ్యాధి కాలుష్యం, అధిక ధూమపానం, ఏదైనా రకమైన శ్వాసకోశ సంక్రమణకు గురికావడం వల్ల సంభవిస్తుంది. కొన్ని సందర్భాల్లో జన్యుపరమైన కారణాల వల్ల కూడా ఈ వ్యాధి వస్తుంది. అంటే మీ కుటుంబంలో ఎవరైనా ఇంతకు ముందు ఈ వ్యాధితో బాధపడినట్లయితే, మీరు కూడా దానితో బాధపడే అవకాశం ఉంది. ఈ వ్యాధికి శాశ్వత నివారణ లేదని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది జన్యు, పర్యావరణ కారణాల వల్ల సంభవిస్తుంది. ఆస్తమాను పూర్తిగా తొలగించగల వైద్య చికిత్స లేదు. ఒక వ్యక్తిలో ఆస్తమా దాడులు అతని రోగనిరోధక వ్యవస్థ కారణంగా కూడా సంభవిస్తాయి. ఈ రకమైన సమస్యకు శాశ్వత చికిత్స కష్టం అవుతుంది. అందుకే ఆస్తమాకు మందు లేదు. అయితే ఇది ఆందోళన చెందాల్సిన విషయం కాదు. మంచి జీవనశైలి, మెరుగైన ఆహారపు అలవాట్లు, ఇన్‌హేలర్‌ను ఉపయోగించడం ద్వారా ఈ వ్యాధిని సులభంగా నియంత్రించవచ్చు.

ఆస్తమాకు శాశ్వత నివారణ లేదని, అయితే దాని మందుల కోర్సును పూర్తి చేయడం అవసరమని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి వస్తే మందులను మధ్యలో వదలకూడదు. కొన్ని సందర్భాల్లో ప్రజలు ఆస్తమాను నియంత్రించడానికి మందులు తీసుకుంటారు. కానీ కొంచెం ఉపశమనం పొందిన తర్వాత చికిత్సను వదిలివేస్తారు. ఈ వ్యాధికి శాశ్వత నివారణ లేదు కాబట్టి. అటువంటి పరిస్థితిలో ఆస్తమా మళ్లీ దాడి చేస్తుంది. ఈ వ్యాధిని నియంత్రించడానికి ప్రజలు ఔషధాల కోర్సును మధ్యలోనే వదిలివేయకూడదని సూచించారు. ఈ వ్యాధి నివారణ కూడా ముఖ్యం. దీని కోసం మీరు మీ చుట్టూ పరిశుభ్రతను కాపాడుకోవాలి, దుమ్ము, మట్టి, పొగ నుండి రక్షణ చాలా ముఖ్యం. క్రమం తప్పకుండా యోగా వ్యాయామాలు చేయండి. అధిక నూనెను తీసుకోవడం మానుకోండి, ధూమపానం చేయవద్దు, మురికి ప్రదేశాలలో బయటకు వెళ్లేటప్పుడు మాస్క్ ధరించండి.

# ఆ సమయంలో తీవ్ర కడుపునొప్పి వేదిస్తుందా?




మహిళలు ఋతుస్రావం రోజుల్లో తీవ్ర శారీరక అసౌకర్యానికి గురవుతుంది. అధిక రక్తస్రావంతో పాటు పొత్తి కడుపులో నొప్పి, తలనొప్పి, కాళ్లు, వెన్నునొప్పి, కడుపు నొప్పి వంటి సమస్యలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి.కొందరికి పీరియడ్స్ పెయిన్ మరింత తీవ్రంగా ఉండడం వల్ల కనీసం లేచి నిలబడలేని పరిస్థితి నెలకొంటుంది. అంతేకాదు ఆ 5 రోజులలో మానసిక స్థితి కూడా సవ్యంగా ఉండదు. శరీరం కూడా బలహీనంగా ఉంది. దీని కారణంగా రోజువారీ కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడుతుంది.ప్రతినెలా ఇలాంటి అనుభవాలు ఎదురవుతుంటంతో మరింత విసుగు తెప్పిస్తుంది. అయితే కొన్ని జాగ్రత్తలు పాటిస్తే రుతుక్రమంలో శారీరక అసౌకర్యాన్ని సులభంగా దూరం చేసుకోవచ్చుంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవేంటో తెలుసుకుందాం..రుతుక్రమం వచ్చే రోజుల్లో ఆహారం సక్రమంగా తీసుకోవాలి. అయితే ఈ సమయంలో వేయించిన ఆహారం, అధిక ఉప్పు ఉండే చిరుతిళ్లకు దూరంగా ఉండాలి.ఇటువంటి ఆహారాలు శరీరంలో నీరు నిలుపుదలకి కారణమవుతాయి. దీంతో శరీరం చాలా బరువుగా అనిపించి, అసౌకర్యం పెరుగుతుంది.పీరియడ్స్ సమయంలో వ్యాయామం చేయకపోవడమే మంచిది. ఇది అస్సలు మంచిది కాదు. బదులుగా ఋతుస్రావం సమయంలో శారీరక అసౌకర్యం, నొప్పిని తగ్గించడానికి యోగా ఉత్తమ మార్గం.నొప్పి నుంచి ఉపశమనం పొందేందుకు మందులు వేసుకునే బదులు తేలికపాటి వ్యాయామం చేస్తే ఆరోగ్యం కుదుటపడుతుంది. అలాగని భారీ వ్యాయామం చేయకూడదు.పీరియడ్స్ సమయంలో స్త్రీల శరీరంలో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుంది. దీని కారణంగా మానసిక స్థితి చికాకుగా మారుతుంది. దీంతొ స్వీట్లు తినాలనే కోరిక పెరుగుతుంది. కానీ ఈ సమయంలో చక్కెర ఉన్న ఆహారాన్ని ఎక్కువగా తినడం ప్రమాదకరం. స్వీట్లు తినాలనుకుంటే డ్రై ఫ్రూట్స్ తినడం మంచిది.పీరియడ్స్ రోజుల్లో టీ, ఆల్కహాల్ తాగడం మానుకోవాలి. టీ, కాఫీలో కెఫీన్ ఉంటుంది. ఇది శరీరంలో డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది.ఆల్కహాల్ తాగడం వల్ల కూడా శరీరం డీహైడ్రేట్ అవుతుంది. ఇది పీరియడ్స్ సమయంలో ఎక్కువ అలసటకు దారితీస్తుంది. తలనొప్పి రావచ్చు.పీరియడ్స్ సమయంలో పాలు లేదా పాల ఉత్పత్తులను నివారించాలి. ఇవి గ్యాస్, గుండెల్లో మంట, కడుపు నొప్పి సమస్యను పెంచుతాయి. కొన్నిసార్లు ఇది మలబద్ధకం సమస్యను కూడా పెంచుతుంది. బహిష్టు సమయంలో తేలికపాటి, పౌష్టికాహారం తీసుకోవాలి. రాత్రిపూట మేల్కొనే అలవాటు ఉంటే, పీరియడ్స్ సమయంలో ఈ అలవాటుకు దూరంగా ఉండాలి. నిద్రలేమి సమస్యలు మరింత డిప్రెషన్‌కు కారణమవుతాయి. అంతేకాకుండా ఈ సమయంలో శరీరానికి విశ్రాంతి అవసరం. ఇది శారీరక అసౌకర్యాన్ని కూడా తగ్గిస్తుంది.

http://vaasthavanesthem.com
# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



## పడేసిన బ్లూచిప్ సంస్థలు



దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. బ్లూచిప్ సంస్థల షేర్లు నష్టాల్లో ట్రేడవడంతో ఒక దశలో 600 పాయింట్లకు పైగా నష్టపోయిన సూచీ చివరకు ఈ నష్టాలను భారీగా తగ్గించుకోగలిగింది. బ్లూచిప్ సంస్థలైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్ల పతనం మార్కెట్లను నష్టాల్లోకి నెట్టేసింది. చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 383.69 పాయింట్లు కోల్పోయి 73,511.85 వద్ద స్థిరపడింది. అటు ఎన్‌ఎస్‌ఈ సూచీ నిఫ్టీ సైతం 140.20 పాయింట్లు కోల్పోయి 22,302.50 వద్దకు జారుకున్నది. మార్కెట్లో పవర్‌గ్రిడ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టాటా మోటర్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎన్‌టీపీసీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టాటా స్టీల్, ఐసీఐసీఐ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్‌లు నష్టపోగా..హెచ్‌యూఎల్, టెక్ మహీంద్రా, నెస్లె, ఐటీసీ, విప్రో, టీసీఎస్, కొటక్ మహీంద్రా బ్యాంక్‌లు లాభాల్లో ముగిశాయి. రంగాలవారీగా చూస్తే రియల్టీ, యుటిలిటీ, కమోడిటీస్, కన్స్యూమర్ డ్యూరబుల్, టెలికం రంగ షేర్లు నాలుగు శాతం వరకు నష్టపోగా..ఐటీ, టెక్నాలజీ షేర్లు లాభపడ్డాయి. ఈ నెల 18న బీఎస్‌ఈతోపాటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్(ఎన్‌ఎస్‌ఈ)లో ప్రత్యేక ట్రేడింగ్ సెషన్‌ను నిర్వహించబోతున్నారు. ప్రాథమిక సైట్‌లో ఏదైన అంతరాయాన్ని ఎదుర్కొనేందుకు ఈ ప్రత్యేక సెషన్‌ను నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. ప్రైమరీ సైట్ ఉదయం 9.15 గంటల నుంచి 10 గంటల వరకు, డీఆర్ సైట్ 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ట్రేడింగ్‌ను నిర్వహించనున్నారు.

## డాక్టర్ రెడ్డీస్‌కు రూ.1,307 కోట్ల లాభం




డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికానికి ఆకర్షణీయ ఫలితాలు నమోదు చేసింది. ఏకీకృత ఖాతాల ప్రకారం ఆదాయం రూ.7,083 కోట్లు ఉండగా, దీనిపై రూ.1,307 కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది. 2022-23 ఇదేకాల ఫలితాలతో పోల్చి చూస్తే ఆదాయం 12%, నికరలాభం 36% పెరిగాయి. గత ఆర్థిక సంవత్సరం (2023-24) పూర్తి కాలానికి డాక్టర్ రెడ్డీస్ ఆదాయం రూ.27,916 కోట్లు కాగా, దీనిపై రూ.5,568 కోట్ల నికరలాభం, రూ.334 ఈపీఎస్ నమోదయ్యాయి. అమెరికాలో అధిక వృద్ధి: ప్రధానంగా ఉత్తర అమెరికా మార్కెట్లో అధిక వృద్ధి నమోదు చేసినందున, గత ఆర్థిక సంవత్సరంలో ఆకర్షణీయ రీతిలో ఆదాయాలు, లాభాలు ఆర్జించగలిగినట్లు డాక్టర్ రెడ్డీస్ సహ-ఛైర్మన్, ఎండీ జీవీ ప్రసాద్ అన్నారు. వివిధ సంస్థలతో లైసెన్సింగ్, సహకార ఒప్పందాలు కుదుర్చుకున్నందున సమీప భవిష్యత్తులో వృద్ధి బాటలో కొనసాగేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పలు కొత్త ఔషధాలను అమెరికాలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. నగదు నిల్వలు రూ.6460 కోట్లు: గత ఆర్థిక సంవత్సరంలో ఉత్తర అమెరికా ఆదాయాలు, 2022-23తో పోల్చితే 28% పెరిగాయి. ఐరోపాలో 17%, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 3% చొప్పున ఆదాయాలు పెరిగాయి. రష్యా అమ్మకాల్లో 7% పెరుగుదల కనిపిస్తోంది. కానీ మనదేశంలో అమ్మకాలు 5% తగ్గాయి. డాక్టర్ రెడ్డీస్ మూలధన వ్యయం గత ఆర్థిక సంవత్సరంలో రూ.1,520 కోట్లు ఉంది. మార్చి చివరికి కంపెనీ చేతిలో రూ.6,460 కోట్ల నగదు నిల్వ ఉంది.

# మెట్రో నగరాల్లో ఖాళీగా షాపింగ్ మాల్స్!



దేశంలోని 8 ప్రధాన నగరాల్లో, స్టాల్స్ స్థలం అతి తక్కువగా నిండుతున్న షాపింగ్ మాల్స్ సంఖ్య పెరిగిందని స్థిరాస్తి సేవల సంస్థ నైట్ ఫ్రాంక్ వెల్లడించింది.ఒక మాల్‌లో 40 శాతానికి మించి స్థలం కనుక ఖాళీగా ఉంటే దానిని ఘోస్ట్ షాపింగ్ మాల్‌గా వ్యవహరిస్తారు. ఇలాంటివి 2022లో 57 షాపింగ్ మాల్స్ ఉండగా, 2023లో వీటి సంఖ్య 64కు పెరిగిందని మంగళవారం విడుదల చేసిన 'థింక్ ఇండియా థింక్ రిటైల్ 2024' నివేదికలో తెలిపింది. ఈ 64 షాపింగ్ మాల్స్ విస్తీర్ణం దాదాపు 1.33 కోట్ల చదరపు అడుగులుగా ఉంటుందని అంచనా వేసింది. 2022లో ఇలాంటి 57 మాల్స్ విస్తీర్ణం 84 లక్షల చదరపు అడుగులుగా ఉంది. ఖాళీగా ఉన్న మాల్స్ వల్ల దాదాపు రూ.6,700 కోట్ల మేరకు నష్టం వాటిల్లిందని వెల్లడించింది. దేశ రాజధాని దిల్లీ (ఎన్‌సీఆర్)లో 53 లక్షల చదరపు అడుగుల షాపింగ్ మాల్స్ స్థలం వృథాగా ఉంది. ముంబయిలో 21 లక్షలు, బెంగళూరులో 20 లక్షల చ.అడుగుల మేర షాపింగ్ మాల్స్ స్థలమూ ఖాళీగానే ఉంది. కోల్‌కతాలో ఖాళీగా ఉన్న మాల్స్ విస్తీర్ణం 237% పెరిగింది. హైదరాబాద్‌లో పరిస్థితి భిన్నంగా ఉంది. ఇక్కడి మాల్స్‌లో గత ఏడాది ఖాళీగా ఉన్న స్థల విస్తీర్ణం 19% తగ్గి, 9 లక్షల చ.అడుగులకు పరిమితమైనట్లు నైట్ ఫ్రాంక్ తెలిపింది. 64 ఘోస్ట్ మాల్స్‌లో 21 దిల్లీలోనే ఉన్నాయి. బెంగళూరులో 12, ముంబయిలో 10, కోల్‌కతాలో 6, హైదరాబాద్‌లో 4, అహ్మదాబాద్, చెన్నై, పుణేల్లో 3 చొప్పున ఉన్నాయి. ఆదాయాలు పెరగడం, యువ జనాభా, పట్టణీకరణ కారణంగా వినియోగం అధికమవుతోంది. వ్యవస్థీకృత రిటైల్ రంగానికి ఇది అనుకూలంగా మారిందని నైట్ ఫ్రాంక్ ఇండియా ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శిశిర్ బైజల్ పేర్కొన్నారు. అదే సమయంలో కొనుగోళ్ల కోసం యువత గ్రేడ్ ఎ మాల్స్‌వైపే చూస్తున్నారు. దీంతో గ్రేడ్ సి రిటైల్ కేంద్రాలు వెనుకబడిపోతున్నాయని పేర్కొన్నారు. దీంతో ఆయా షాపింగ్ మాళ్లను తిరిగి కొత్తగా తీర్చిదిద్దుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కొందరు విక్రయదారులేమో అలాంటి మాల్స్‌లో లీజు రద్దు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని వెల్లడించారు. ప్రథమ శ్రేణి నగరాల్లో షాపింగ్ మాల్స్ సంఖ్య గతంతో పోలిస్తే తగ్గినట్లు నైట్ ఫ్రాంక్ వెల్లడించింది. 8 నగరాల్లో కొత్తగా వచ్చిన వాటితో కలిపి షాపింగ్ మాల్స్ సంఖ్య 263గా ఉందని పేర్కొంది.

# ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానాలు రద్దు




ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ వివాదాల్లో కొనసాగుతోంది. కొన్ని రోజుల క్రితం, టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్‌లైన్‌లోని సిబ్బంది తమ ఎయిర్‌లైన్‌లో నిర్వహణలో లోపాలున్నట్లు ఆరోపించారు. సిబ్బంది కొరత కారణంగా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ చాలా విమానాలను రద్దు చేసింది. టాటా గ్రూప్ యూనిట్ ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ తనతో ాూ×శ కనెక్ట్‌ని విలీనం చేసే ప్రక్రియలో ఉంది. దీనిపై గత కొంతకాలంగా ఈ ఎయిర్‌లైన్ సిబ్బందిలో ఆగ్రహం వ్యక్తమవుతోంది. సోమవారం సాయంత్రం నుండి చాలా మంది సిబ్బంది అనారోగ్యంతో బాధపడుతున్నారని వర్గాలు బుధవారం తెలిపాయి. ఈ కారణంగా సిబ్బంది సంఖ్య తగ్గింది. కొచ్చి, కాలికట్, బెంగుళూరు సహా వివిధ విమానాశ్రయాలలో అనేక విమానాలు రద్దు చేయబడ్డాయి. గత నెలలో ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సిబ్బంది బృందానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంప్లాయీస్ యూనియన్ ఎయిర్‌లైన్‌లో తప్పు నిర్వహణను ఆరోపించింది. ఉద్యోగుల పట్ల వివక్ష చూపుతున్నారని అన్నారు. సుమారు 300 మంది ఉద్యోగుల నుంచి తమకు ఫిర్యాదులు అందాయని యూనియన్ పేర్కొంది. మేనేజ్‌మెంట్ చెడు ప్రవర్తన ఉద్యోగి నైతికతపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. విమానాలు హఠాత్తుగా రద్దు కావడంపై పలువురు ప్రయాణికులు బుధవారం సోషల్ మీడియా వేదికగా ఫిర్యాదు చేశారు. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో ఒక ప్రయాణికుడు చేసిన పోస్ట్‌లో క్షమాపణలు చెప్పింది. 'మా సర్వీస్ రికవరీ ప్రాసెస్ కింద, మీరు వచ్చే ఏడు రోజుల్లో విమానాన్ని రీషెడ్యూల్ చేసుకోవడాన్ని ఎంచుకోవచ్చు లేదా మా చాట్ బోట్ టియా ద్వారా వాపసు కోసం అభ్యర్థించవచ్చు' అని ఎయిర్‌లైన్ తెలిపింది. ఈ విషయంపై ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రతినిధి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో క్లారిటీ ఇచ్చారు. "మా సిబ్బంది బృందం గత రాత్రి అకస్మాత్తుగా అనారోగ్యానికి గురైనట్లు నివేదించింది. ఫలితంగా విమానాలు ఆలస్యం, రద్దు చేయబడ్డాయి. అయితే, అలా చేయడం వెనుక గల కారణాలను తెలుసుకోవడానికి మేము సిబ్బందిని సంప్రదిస్తున్నాము. మా బృందాలు ఈ సమస్యను చురుగ్గా పరిశీలిస్తున్నాయి. తద్వారా ప్రయాణికులకు కలిగే ఏదైనా అసౌకర్యాన్ని తగ్గించవచ్చు. విమానాలను ఆకస్మికంగా రద్దు చేసినందుకు మేము క్షమాపణలు కోరుతున్నాము." అని అతను చెప్పాడు.

# పాక్‌ను ఓడించగానే రాత్రంతా సంబరాలు.. నేనైతే



వన్డే ప్రపంచకప్-2023 ఆరంభంలో ఓటములు చవిచూసిన అఫ్ఘనిస్తాన్ ఇంగ్లండ్‌ను ఓడించి సంచలన గెలుపుతో విజయాల బాట పట్టింది. ఆ తర్వాత పాకిస్తాన్‌ను మట్టికరిపించిన హష్మతుల్లా బృందం.. శ్రీలంక, నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌లలో కూడా గెలుపు బావుటా ఎగురవేసింది. ఈ క్రమంలో చాంపియన్స్ ట్రోఫీ-2025కి కూడా అర్హత సాధించింది. భారత్ వేదికగా జరిగిన ఈ మెగా టోర్నీలో ఏమాత్రం అంచనాలు లేకుండా బరిలోకి దిగిన అఫ్గన్ ఊహించని స్థాయిలో ప్రత్యర్థులకు షాకిచ్చి సత్తా చాటింది. ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లోనూ ఆఖరి వరకు అద్భుతంగా పోరాడి ఓడినా అభిమానుల హృదయాలు గెలిచింది. సంతృప్తిగానే మెగా టోర్నీ నుంచి నిష్క్రమించింది. అయితే, అన్నింటికంటే పాకిస్తాన్‌పై గెలుపు మాత్రం అఫ్గన్‌కు ప్రత్యేకంగా నిలిచిపోయింది. ఎందుకంటే.. అంతర్జాతీయ వన్డేల్లో అది కూడా.. వరల్డ్‌కప్ లాంటి ప్రధాన ఈవెంట్లో తొలిసారి పాక్‌పై అఫ్గనిస్తాన్ పైచేయి సాధించింది. స్టార్ బ్యాటర్లు రహ్మనుల్లా గుర్బాజ్(65), ఇబ్రహీం జద్రాన్(87), రెహమత్ షా(77) ఇన్నింగ్స్ కారణంగా తొలిసారి పాక్‌ను ఓడించింది. దీంతో అఫ్గన్ ఆటగాళ్ల సంబరాలు అంబరాన్నంటాయి.

### రాత్రి మొత్తం డాన్స్ చేస్తూ

తాజాగా ఈ విషయం గురించి గుర్తుచేసుకున్నాడు అఫ్గనిస్తాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్. "పాకిస్తాన్ మీద గెలిచిన తర్వాత ఆ రోజు రాత్రి మొత్తం నేను డాన్స్ చేస్తూ సెలబ్రేట్ చేసుకుంటూనే ఉన్నాను. గ్రౌండ్ నుంచి హోటల్ దాకా సంబరాలు చేసుకున్నా. అర్ధరాత్రి దాటిన తర్వాత నేను విశ్రాంతి తీసుకోలేదు. అప్పుడు నన్నెవరైనా చూసి ఉంటే.. అసలు నాకు వెన్నునొప్పి ఉందంటే నమ్మేవారే కాదు.

### గతంలో ఎప్పుడూ లేని విధంగా

అప్పటికీ జాగ్రత్తగా ఉండాలని మా ఫిజియో చెప్తూనే ఉన్నారు. ఏదేమైనా నేను అలా పిచ్చిపట్టినట్లుగా డాన్స్ చేస్తూ సెలబ్రేట్ చేసుకుంటూ ఉంటే మా జట్టు మొత్తం ఆశ్చర్యపోయింది. ఎందుకంటే గతంలో ఎప్పుడూ వాళ్లు నన్ను అలా చూడనేలేదు" అని ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫోతో రషీద్ ఖాన్ చెప్పుకొచ్చాడు. కాగా ఆ మ్యాచ్‌లో పది ఓవర్లు బౌల్ చేసిన రషీద్ వికెట్ తీయకపోయినా పొదుపుగా(ఎకానమీ 4.10) బౌలింగ్ చేశాడు. నాటి మ్యాచ్‌లో నూర్ అహ్మద్ మూడు వికెట్లతో చెలరేగి పాక్ బ్యాటింగ్ ఆర్డర్‌ను దెబ్బకొట్టాడు.

### ఐపీఎల్‌తో బిజీ

ఇదిలా ఉంటే.. రషీద్ ఖాన్ ప్రస్తుతం ఐపీఎల్-2024తో బిజీగా ఉన్నాడు. గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న అతడు ఇప్పటి వరకు 102 పరుగులు చేయడంతో పాటు 8 వికెట్లు తీశాడు.

## ఢిల్లీ క్యాపిటల్స్ సహ యజమాని అతి ప్రవర్తన.. ఇందులో నిజమెంత..?



ఐపీఎల్ 2024 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో నిన్నటి (మే 7) మ్యాచ్ సందర్భంగా ఢిల్లీ క్యాపిటల్స్ సహ యజమాని పార్థ్ జిందాల్ ప్రవర్తించిన తీరు వివాదాస్పదంగా మారింది. ఈ మ్యాచ్‌లో రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ అనుమానాస్పద క్యాచ్ ఔట్ నిర్ణయం పెండింగ్‌లో ఉన్నప్పుడు పార్థ్ అతిగా ప్రవర్తించాడు. థర్డ్ అంపైర్ రీప్లే చూస్తున్నప్పుడు గ్యాలరీలో నుంచి ఔట్ ఔట్ అంటూ అరుస్తూ కేకలు పెట్టాడు. ఫ్రాంచైజీకి సహ యాజమాని అయిన వ్యక్తి నుంచి ఇలాంటి ప్రవర్తనను నెటిజన్లు అస్సలు తీసుకోలేకపోయారు. ఈ విషయంపై పార్థ్ ట్రోలింగ్‌ను ఎదుర్కొంటుండగానే ఇతని మరో వీడియో ఒకటి బాగా వైరలైంది. ఆ వీడియోలో పార్థ్ తన స్థాయిని మరిచి అతిగా విజయోత్సవ సంబురాలు చేసుకుంటూ కనిపించాడు. రాయల్స్‌పై విజయం అనంతరం పార్థ్ సంతోషం పట్టలేక ఇలా ఓవరాక్షన్ చేశాడని ప్రచారం జరిగింది. అయితే ఇందులో ఎంతమాత్రం నిజం లేదని తెలిసింది. ఈ వీడియోలో ఉన్నది పార్థే అయినప్పటికీ.. అతను చేసుకున్న సంబురాలు మాత్రం ఇప్పటివి కాదని తేలింది. 2023 మహిళల ఐపీఎల్ సందర్భంగా ఆర్సీబీతో జరిగిన ఉత్కంఠ సమరంలో గెలుపు అనంతరం పార్థ్ ఈ తరహా సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. నాటి సంబురాలకు సంబంధించిన వీడియో నిన్నటి నుంచి వైరలవుతుంది. ఈ వీడియోను చూసి పార్థ్‌ను నెటిజన్లు ఆటాడుకుంటున్నారు. వేల కోట్లకు అధిపతి, ఓ ఫ్రాంచైజీకి సహ యజమాని అయిన వ్యక్తి ఇలాగేనా ప్రవర్తించేదంటూ చురకలంటిస్తున్నారు. పార్థ్‌కు పారిశ్రామికవేత్తగా రాని పబ్లిసిటీ ఈ ఒక్క ఘటనతో వచ్చింది. మ్యాచ్ అనంతర?ం పార్థ్.. సంజూ శాంసన్, రాజస్థాన్ రాయల్స్ యజమానితో జరిపిన సంభాషణకు సంబంధించిన వీడియో కూడా నెట్టింట చక్కర్లు కొడుతుంది. ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీకి సహ యజమాని అయిన పార్థ్.. జేఎస్‌డబ్ల్యూ స్పోర్ట్స్‌కు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నాడు. జిందాల్ కుటుంబం భారత దేశంలో అత్యంత ప్రముఖమైన వ్యాపార కుటుంబం. సంజూ వివాదాస్పద క్యాచ్ విషయానికొస్తే.. మ్యాచ్ రసవత్తరంగా సాగుతున్న సమయంలో సంజూ భారీ షాట్‌కు ప్రయత్నించి బౌండరీ రోప్‌కు అతి సమీపాన షాయ్ హోప్ చేతికి చిక్కాడు. ఈ క్యాచ్‌పై ఫీల్డ్ అంపైర్‌కు క్లారిటీ లేకపోవడంతో థర్డ్ అంపైర్‌కు రిఫర్ చేశారు.

స్పోర్ట్స్

## శతక్కొట్టిన ఆటపట్టు.. టీ20 వరల్డ్‌కప్ క్వాలిఫయర్ ఛాంపియన్‌గా శ్రీలంక




ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ క్వాలిఫయర్-2024 పోటీల్లో శ్రీలంక జట్టు విజేతగా అవతరించింది. అబుదాబీలో నిన్న (మే 7) జరిగిన ఫైనల్లో లంక జట్టు స్కాట్లాండ్‌పై 68 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. లంక కెప్టెన్ చమారీ ఆటపట్టు మెరుపు శతకంతో (63 బంతుల్లో 102బీ 13 ఫోర్లు, 3 సిక్సర్లు) విజృంభించి జట్టు విజయంలో ప్రధానపాత్ర పోషించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక చమారీ రెచ్చిపోవడంతో నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది. లంక ఇన్నింగ్స్‌లో చమారీ మినహా ఎవ్వరూ రాణించలేకపోయారు. నీలాక్షి డిసిల్వ 26 నాటౌట్, కవిశ దిల్హారి 15, విశ్మి గుణరత్నే 9, హర్షిత మాధవి 8, హాసిని పెరెరా 0 పరుగులు చేశారు. స్కాట్లాండ్ బౌలర్లలో రేచల్ స్లేటర్ 2, ప్రియనాజ్, కేథరీన్ ఫ్రేజర్, అబ్తహా మక్సూద్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం? 170 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలో?కి దిగిన స్కాట్లాండ్ జట్టు నిర్ణీత ఓవర్లు పూర్తయ్యేసరికి 7 వికెట్ల నష్టానికి 101 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఉదేషిక ప్రబోధని 3 వికెట్లతో చెలరేగగా.. ఇనోశి ప్రియ, సుగందిక కుమారి, కవిశ దిల్హారి తలో వికెట్ పడగొట్టారు. స్కాట్లాండ్ ఇన్నింగ్స్‌లో ప్రియనాజ్ (30) టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఈ మ్యాచ్‌లో ఫలితంతో సంబంధం లేకుండా శ్రీలంక, స్కాట్లాండ్ జట్లు ఈ ఏడాది అక్టోబర్‌లో జరుగబోయే మహిళల టీ20 ప్రపంచకప్‌కు క్వాలిఫై అయ్యాయి. మహిళల పొట్టి ప్రపంచకప్ బంగ్లాదేశ్ వేదికగా అక్టోబర్ 3న ప్రారంభమవుతుంది.

# కార్తికేయ భజే వాయు వేగం నుంచి ఐశ్వర్యమీనన్ లుక్



ఆర్ఎక్స్ 100 ఫేం కార్తికేయ నటిస్తోన్న తాజా చిత్రం భజే వాయు వేగం  కార్తికేయ 8గా వస్తోన్న ఈ మూవీని డెబ్యూ డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి డైరెక్ట్ చేస్తున్నాడు. సంఘటనల సుడిగుండంతో జీవితం తలకిందులుగా మారినప్పుడు ఏమి జరుగుతుందో తెలుసుకోవడానికి వేచి ఉండండి.. అంటూ మేకర్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నారు. కార్తికేయ బ్యాట్ పెట్టుకొని పరుగులు పెడుతున్న స్టిల్‌ను షేర్ చేస్తూ.. అతడు పార్క్ నుండి తన అదృష్టాన్ని ఛేజ్ చేస్తూ వస్తున్నాడు. మిమ్మల్ని మీ సీట్ల అంచున ఉంచే రేసీ థ్రిల్లర్‌గా సినిమా ఉండబోతుందంటూ ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. తాజాగా ఈ మూవీ నుంచి సెట్ అయ్యిందే సాంగ్ అప్‌డేట్ అందించారు. ఈ పాటను రేపు ఉదయం 9:09 గంటలకు లాంఛ్ చేయబోతున్నట్టు ప్రకటించారు. ఇక మరోవైపు ఐశ్వర్యమీనన్‌కు బర్త్ డే విషెస్ తెలియజేస్తూ.. ఆమె ప్రజెంటేషన్ మీ మనసును దోచేయడం పక్కా అని రిలీజ్ చేసిన లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్ బ్యానర్‌లో వస్తోన్న ఈ మూవీలో కార్తికేయ యూనిక్ రోల్‌లో కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. సాలిడ్ కంటెంట్‌తో వస్తోన్న ఫుల్ ఎంటర్‌టైనర్ మూవీలో మలయాళ భామ ఐశ్వర్యమీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. హ్యాపీ డేస్ ఫేం రాహుల్ టైసన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీకి రాధన్ సంగీతం అందిస్తుండగా.. కపిల్ కుమార్ బీజీఎం సమకూరుస్తున్నాడు. ఆర్‌డీ రాజశేఖర్ సినిమాటోగ్రఫర్ కాగా.. పీ అజయ్ కుమార్ రాజు సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.



# రవితేజ “మిస్టర్ బచ్చన్” అప్‌డేట్

మాస్ రాజా రవితేజ ప్రస్తుతం వరుస సినిమాలు చేస్తూ బిజీ గా వున్నారు.ధమాకా సినిమాతో సూపర్ హిట్ అందుకున్న రవితేజ ,వాల్తేరు వీరయ్య సినిమాతో మరో హిట్ ను అందుకున్నారు.అయితే ఆ తరువాత నటించిన రావణాసురుడు,టైగర్ నాగేశ్వరరావు సినిమాలు డిజాస్టర్ గా నిలిచాయి.అయితే రవితేజ నటించిన రీసెంట్ మూవీ “ఈగల్” కూడా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేదు..కానీ రవితేజ యాక్షన్ కు మాత్రం ప్రేక్షకుల నుండి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం రవితేజ నటిస్తున్న లేటెస్ట్ మూవీ ‘మిస్టర్ బచ్చన్’. ‘నామ్‌తో సునాహెూగా’ అనేది ఈ సినిమా ట్యాగ్ లైన్. ఈ సినిమాలో రవితేజ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తుంది. టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ హరీశ్‌శంకర్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ సినిమాని ఎంతో గ్రాండ్ గా నిర్మిస్తున్నారు.మిస్టర్ బచ్చన్ మూవీ షూటింగ్ ఇటీవల దర్శకుడు హరీశ్‌శంకర్ ఈ సినిమాకు సంబంధించి మేజర్ టాకీ పార్ట్ షూటింగ్ ఉత్తరప్రదేశ్ మరియు హైదరాబాద్ లో పూర్తి చేశారు. ఇక సాంగ్స్ మాత్రమే బ్యాలెన్స్ వున్నాయి.సాంగ్స్ షూటింగ్ కోసం ఈ వారం చిత్రయూనిట్ ఆమెరికా వెళ్లనుందని సమాచారం. ప్రస్తుతం హరీశ్‌శంకర్ అమెరికాలోనే ఉన్నారని సమాచారం. లొకేషన్ సెర్చింగ్ కోసం ఆయన అక్కడ బసచేసినట్టు తెలుస్తున్నది.ఈ సినిమాకు మిక్కీ జె.మేయర్ మ్యూజిక్ అందిస్తున్నారు.

# రూమర్‌పై స్పందించిన దేవర బ్యూటీ



బాలీవుడ్ యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.అతిలోక సుందరి శ్రీదేవి కూతురిగా ఈ భామ హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది.తన అందం ,నటనతో బాలీవుడ్ లో ఈ భామ వరుస సినిమాలు చేసి ప్రేక్షకులను ఎంతగానో మెప్పించింది.ప్రస్తుతం ఈ భామ వరుస సినిమాలతో బిజీబిజీగా వుంది.మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న దేవర చిత్రంతో ఆమె టాలీవుడ్?లో ఎంట్రీ ఇస్తున్నారు.ఈ చిత్రంలో పల్లెటూరి అమ్మయి తంగం పాత్రను ఆమె పోషిస్తున్నారు. గ్లోబల్ స్టార్ రాంచరణ్ తో కూడా జాన్వీ కలిసి నటించనున్నారు. రాంచరణ్ బుచ్చిబాబు కాంబోలో తెరకెక్కనున్న మూవీ “ఆర్సి 16 ” లో జాన్వీ హీరోయిన్?గా నటించనున్నారు.బాలీవుడ్?లో ఈ భామ ప్రస్తుతం మిస్టర్ అండ్ మిసెస్ మహీ, ఉల్జాతో పాటు మరో మూవీ కూడా చేస్తుంది. ఇదిలా ఉంటే శిఖర్ పహారియాతో ఆమె ప్రేమలో ఉన్నారని కొంతకాలంగా రూమర్లు వస్తున్నాయి.జాన్వీ, శిఖర్ కలిసి ఎన్నోసార్లు బయట కనిపించారు. అయితే తిరుపతిలో శిఖర్ పహారియనాను జాన్వీ కపూర్ పెళ్లి చేసుకోనున్నారనే రూమర్ తెగ వైరల్ అయింది.ఆ రూమర్ పై తాజాగా జాన్వీ స్పందించారు.జాన్వీ కపూర్ ,శిఖర్ పహారియా వివాహం తిరుపతిలో జరగనుందంటూ ఓ ఫొటోను ఓ యూజర్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయడం జరిగింది.అయితే దీనికి జాన్వీ స్పందించారు. ‘కుచ్ బీ’ అంటూ ఆ పోస్ట్‌కు జాన్వీ కామెంట్ చేసారు. ఏదైనా రాసేస్తారా అని ఆమె మండిపడ్డారు. తన పెళ్లి గురించి వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని జాన్వీ తెలిపారు.

# ఫరియా హాట్ కామెంట్స్



జాతి రత్నాలు ఫేమ్ ఫరియా అబ్దుల్లా గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు.. ఒక్క సినిమాతోనే ఇండస్ట్రీని ఓ ఊపు ఊపేసింది.. ఆ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో ఆ తర్వాత వరుస సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ వచ్చింది.ఈ క్రమంలోనే తాజాగా అల్లరి నరేష్ హీరోగా తెరకెక్కిన ‘ఆ ఒక్కటి అడక్కు’ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. ఆ సినిమా మంచి హిట్ టాక్ ను సొంతం చేసుకుంది.. ప్రస్తుతం థియేటర్లలో దూసుకుపోతుంది..ఈ సినిమా ఒకవైపు మిక్స్ టాక్ ను అందుకున్నా కూడా మరోవైపు కలెక్షన్లను కురిపిస్తుంది.. ఇక ఈ సినిమా సక్సెస్ టాక్ ను అయితే అందుకుంది.. ఇదిలా ఉండగా.. ఈ ముద్దుగుమ్మ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నది.. ఈ సందర్భంగా ఎన్నో విషయాలను అందరికీ చెప్పింది.. అలాగే తనకు పెళ్లిపై హెూప్ లేదు కానీ.. పిల్లలు మాత్రం కావాలంటూ చెప్పుకొచ్చింది.. ఇటీవల ఇంటర్వ్యూ లో పాల్గొన్న ఈమె మాట్లాడుతూ.. ‘నా మ్యారేజ్ పైన నాకు హెూప్ కూడా లేదు. ఒకవేళ అయితే అవ్వోచ్చు. కానీ కచ్చితంగా నేను పెళ్లి చేసుకోవాలి అని అయితే నాకు లేదు. కానీ నాకు పిల్లలు అంటే మాత్రం చాలా ఇష్టం.. అయితే అమ్మ అవుతాను.. పెళ్లి గురించి ఆలోచించాలి అని చెప్పుకొచ్చింది.. అయితే తండ్రి బాధ్యతలు కూడా ఉండాలి. ఒక చైల్డ్‌ని తల్లీతండ్రి ఇద్దరు కలిసే పెంచాలి. దాంట్లో నాకు డౌట్ లేదు.. కానీ పెళ్లి అనేది ఆలోచించాలి అని చెప్పింది.. ఆ వీడియో కూడా సోషల్ మీడియాలో తెగ వైరల్ అవ్వడంతో నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు..

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com